VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A., New Zealand)
QUALITY SERVICE SINCE 1997
AAERI MEMBER QEAC No. E334
1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
:91(40) 27628104, 27674007
:victoria.ashoknagar@gmail.com
://www.victoriaoverseas.com

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL 9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 346, పేజీలు - 08
బుధవారం, ఏప్రిల్ 3, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో
## భారీ ఎన్‌కౌంటర్
**- 8 మంది మావోయిస్టులు హతం**



**బీజాపూర్ (ప్రశ్న న్యూస్)** ఛత్తీస్‌గఢ్‌లోని అటవీ ప్రాంతం కాల్పులతో దద్దరిల్లింది. లోక్‌సభ ఎన్నికల టైంలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచిన పోలీసులు అనుమానితులను ప్రశ్నిస్తున్నారు. కూంబింగ్‌ను ముమ్మరం చేశారు. ఈ మధ్య తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దులు, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దుల్లో జరిగిన రెండు 6లో



## బీజేపీని ఒక్క మాట
# అనలేకపోతున్న కేసీఆర్
**- వ్యూహమా.? భయమా.?**

**హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఇచ్చిన షాక్ తర్వాత కేసీఆర్ పెద్దగా బయట కనిపించలేదు. ఓడిపోయిన తర్వాత సంఘీభావంగా పలువురు నేతలు, కార్యకర్తలు ఫామ్‌హౌస్‌కు వస్తున్న సందర్భంలో ఆయన బాత్ రూంలో జారి పడటంతో విశ్రాంతికి పరిమితమయ్యారు. తర్వాత నల్లగొండలో బహిరంగసభ మళ్లీ నల్లగొండ జిల్లాలోనే రైతుల పరామర్శ యాత్ర చేసారు. రెండు సందర్భాలు పరోక్షంగా అయినా ఎన్నికల కోణంలో నిర్వహించిన పర్యటనలే. అయితే రెండు సందర్భాల్లోనూ కేసీఆర్ బీజేపీ గురించి ఒక్క మాట మాట్లాడలేదు. విమర్శించలేదు. ఈ రెండు సందర్భాల్లోనే కాదు కీలకమైన పరిణామాలు జరిగినప్పుడు కూడా అంటే కుమార్తెను అరెస్టు చేసిన అంశంపైనా ఆయన స్పందించలేదు.

**బీజేపీ జోలికి వెళ్లకూడదని కేసీఆర్ అనుకుంటున్నారా.?**

కేసీఆర్ వ్యవసాయం, రైతుల 6లో

# మొదటి రాత్రి జాగరమే
**- పడిపోయిన షుగర్ లెవల్స్**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ కేసులో ఈడీ కస్టడీ ముగియడంతో ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు జ్యుడిషియల్ కస్టడీ విధించింది. దీంతో అధికారులు కేజ్రీవాల్‌ను సోమవారం తీహార్ జైలుకు తరలించారు. 15 రోజుల జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా మొదటి రోజు కేజ్రీవాల్ జైలులో చాలా ఇబ్బంది పడినట్లు జైలు అధికారులు పేర్కొన్నారు. ఇక తొలిరోజు రాత్రి కొద్దిసేపు మాత్రమే నిద్రపోయినట్లు చెప్పారు. రాత్రంతా సెల్‌లో అటూ ఇటూ తిరుగుతూ ఉన్నట్లు జైలు సిబ్బంది వెల్లడించారు. ఈ క్రమంలోనే మంగళవారం ఉదయం కేజ్రీవాల్ చాలా నీరసంగా కనిపించారని ఆయన షుగర్ లెవల్స్ కూడా పడిపోయినట్లు తెలిపారు. తీహార్ జైలు జైల్ నెంబర్-2 లో అరవింద్ కేజ్రీవాల్‌ను ఒక్కరినే ఉంచారు. ఈ క్రమంలోనే ఆయనను 14 %ఇ% 8 విస్తీర్ణం ఉన్న సెల్ కేటాయించారు. సోమవారం సాయంత్రం 4 గంటలకు కేజ్రీవాల్‌ను అధికారులు తీహార్ జైలుకు తరలించారు. జైలులోకి వెళ్లిన తర్వాత సెల్‌లోకి పంపించే ముందు కేజ్రీవాల్‌కు డాక్టర్లు మెడికల్ టెస్ట్‌లు చేశారు. ఆ సమయంలో ఆయన రక్తంలో షుగర్ లెవల్స్ 50 కంటే తక్కువ ఉన్నట్లు గుర్తించారు. దీంతో డాక్టర్ల సూచన మేరకు మందులు అందించినట్లు జైలు అధికారులు తెలిపారు. ఈ క్రమంలోనే జైలులో కేజ్రీవాల్‌కు ఒక పరుపు, దుప్పట్లు, రెండు దిండ్లు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఇక నిన్న మధ్యాహ్నం టీ, రాత్రి డిన్నర్.. ఆయన ఇంటి నుంచి తీసుకువచ్చిన ఆహారాన్ని అందించినట్లు జైలు సిబ్బంది తెలిపారు. ఇక సోమవారం రాత్రి కొద్దిసేపు కేజ్రీవాల్ నేలపైనే పడుకున్నారని.. ఇక నిద్ర పోకుండా సెల్‌లో అటు, ఇటు తిరుగుతూ కనిపించినట్లు జైలు వర్గాలు తెలిపాయి. మంగళవారం ఉదయం ధ్యానంతో కేజ్రీవాల్ తన రోజును ప్రారంభించారని పేర్కొన్నాయి. ఆ తర్వాత కేజ్రీవాల్‌కు జైలు అధికారులు టీ, 6లో

## 99 మార్కులు తెచ్చుకున్న
# స్టూడెంట్ పరీక్షలకు భయపడతాడా.?



- మేమంతా సిద్ధం పేరిట సీఎం జగన్ ఎన్నికల ప్రచారం
- మారిన ఏపీ సీఎం జగన్ నినాదం
- ప్రతిపక్షంలో ఉన్న వారు విడివిడిగా రాలేకపోతున్నారని ఎద్దేవా
- ఒంటరిగా పోటీ చేసే ధైర్యం ఏ ఒక్కరూ చేయలేకపోతున్నారని వ్యాఖ్యలు

**మదనపల్లె (ప్రశ్న న్యూస్)** నిన్న మొన్నటి వరకూ వైనాట్ 175 అనే నినాదంతో ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రచారం చేశారు. పెత్తందారులకు, సామాన్యులకు మధ్య జరుగుతున్న ఎన్నికలు ఏపీ అసెంబ్లీ ఎన్నికలు అని పదే పదే ప్రస్తావించారు. తాజాగా మదనపల్లెలో నిర్వహించిన 'మేమంతా సిద్ధం' బహిరంగ సభకు హాజరైన సీఎం జగన్ మాట్లాడుతూ.. వైనాట్ 175 కాదు, ఏపీలు డబుల్ సెంచరీ చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో 175 స్థానాలతో పాటు రాష్ట్రంలోని మొత్తం 25 ఎంపీ స్థానాల్లో వైసీపీ అభ్యర్థులు విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ వైనాట్ 200 అంటున్నారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాల్ని దూరం చేయడమే చంద్రబాబు, టీడీపీ, జనసేన లక్ష్యమని జగన్ ఆరోపించారు. అవ్వాతాతలకు, దీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు, మంచం నుంచి లేవలేని స్థితిలో ఉన్న వారికి ఏ ఇబ్బంది లేకుండా ఇంటి వద్ద పింఛన్ పంపిణీ చేస్తుంటే ఈసీకి ఫిర్యాదు చేయించి 6లో

## విపరీతమైన వేడి గాలులు
**- ఐఎండీ హెచ్చరిక..**

**న్యూఢిల్లీ** దేశంలో ఏప్రిల్ నుంచి జూన్ వరకు మూడు నెలల పాటు ఎండలు మండి పోనున్నాయని, విపరీతమైన వేడి వాతావరణం నెలకొంటుందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ప్రకటించింది.. మధ్య, పశ్చిమ ద్వీప కల్ప భాగాల్లో ఈ ప్రభావం అధికంగా ఉంటుందని వెల్లడించింది. ఏప్రిల్ నుంచి జూన్ వరకు దేశం లోని చాలా ప్రాంతాల్లో సాధారణ గరిష్ఠ ఉష్ణోగ్రతల కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, మధ్య, పశ్చిమ ద్వీప కల్ప ప్రాంతాల్లో ఈ ప్రభావం అధికంగా ఉండే అవకాశముందని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ హిమాలయ ప్రాంతం, ఒడిశా ఉత్తర భాగంలో సాధారణం నుంచి సాధారణ గరిష్ఠ ఉష్ణోగ్రతల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని చెప్పారు. అదే సమయంలో మైదాన ప్రాంతంలో వేడి గాలులు వీచే రోజులు పెరిగే అవకాశముందన్నారు. సాధారణంగా నాలుగు నుంచి ఎనిమిది రోజులు వేడి గాలులు వీచేవని, ఈ సారి పది నుంచి 20 రోజుల పాటు వీచే అవకాశముందని హెచ్చరించారు. గుజరాత్, మధ్య మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక, రాజస్థాన్, మధ్య ప్రదేశ్, ఒడిశా, ఉత్తర ఛత్తీస్గఢ్, ఆంధ్ర ప్రదేశ్ లలో వేడి గాలుల ప్రభావం తీవ్రంగా ఉండనుందని మహాపాత్ర చెప్పారు..

## బీఆర్ఎస్ నేతల చిట్టా
# బయటపెడితే తట్టుకోలేరు
**- కడియం స్ట్రాంగ్ వార్నింగ్**



వరంగల్ (ప్రశ్న న్యూస్) కారు గుర్తుపై గెలిచి కాంగ్రెస్‌లో చేరడంపై వస్తున్న విమర్శలకు కడియం శ్రీహరి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. వరంగల్‌లో కుమార్తె కావ్యతో కలిసి ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన కడియం శ్రీహరి బీఆర్ఎస్, బీజేపీ నేతలపై విమర్శలు చేశారు. ఆయన ఏమన్నారంటే "ఇది నా చివరి ఎన్నిక కావచ్చు. నీతి నిజాయితీగా రాజకీయం చేశాను. పీసీసీ పెద్దల ఆహ్వానంతోనే కాంగ్రెస్‌లో చేరాను. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు,కార్యకర్తలు ఆశీర్వదించాలి. కడియం కావ్యకు వరంగల్ ఎంపీ టికెట్ ఇచ్చిన కాంగ్రెస్ పెద్దలకు కృతజ్ఞతలు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా. అని అన్నారు.

**కాంగ్రెస్ వల్లే సాధ్యం**

అటు బీజేపీపై కూడా కడియం శ్రీహరి ధ్వజమెత్తారు. దర్యాప్తు సంస్థలను అడ్డం పెట్టుకొని రాజకీయం చేస్తున్న మోదీని ఎదుర్కొనే శక్తి 6లో

## కల్వకుంట్ల
# కన్నారావు అరెస్ట్
- భూ వివాదంలో నమోదైన కేసే కారణం
- అదుపులోకి తీసుకున్న ఆదిభట్ల పోలీసులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తోన్న వేళ తెలంగాణలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ గడ్డు కాలం ఎదుర్కోంది. ఓవైపు పార్టీలోని కీలక నేతలంతా కాంగ్రెస్ బాట పడుతుంటే మరోవైపు గులాబీ నేతల అరెస్టులు 6లో

# ఈ 6న ఏఐసీసీ మ్యానిఫెస్టో విడుదల
**- రేవంత్ రెడ్డి ప్రకటన**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** చనిపోయిన రైతుల వివరాలు ఇవ్వండి, వారికి నష్టపరిహారం ఇచ్చి ఆదుకుంటాం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ నేతలు రైతుల ఆత్మహత్యలు, సమస్యలపై చేస్తున్న కామెంట్లపై రేవంత్ స్పందించారు. చనిపోయిన రైతుల వివరాలు ఇచ్చేందుకు కేసీఆర్ కు 48 గంటల సమయం ఇస్తున్నాను, రైతుల పూర్తి వివరాలు ఇస్తే ఎన్నికల కోడ్ ముగియగానే వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తామని ప్రకటించారు. పంటలు ఎండిపోక ముందే కేసీఆర్ జరగనున్న విషయం మాకు చెప్పొచ్చు కదా, ఎండిపోయిన తరువాత మంటల దగ్గర కేసీఆర్ చలి కాచుకుందాం అనుకుంటున్నాడు అని విమర్శించారు.

**తుక్కుగూడ సభలో మ్యానిఫెస్టో విడుదల**

ఈనెల 6 తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహించనుంది. ఆ సభలోనే ఏఐసీసీ మ్యానిఫెస్టో విడుదల చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తుక్కుగూడ సభకు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సభకు హాజరవుతారని చెప్పారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రాష్ట్రానికి జరిగే మేలును ఈ సభ ద్వారా ప్రజలకు వివరిస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 6లో

# మూసీలో
# హార్డ్ డిస్కులు లభ్యం
**- పోలీసుల చేతికి 'ఫోన్ ట్యాపింగ్ కేసు' కీలక ఆధారాలు**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోన్న ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసులు కీలక ఆధారాలు సేకరించినట్టు తెలుస్తోంది. అడిషనల్ ఎస్పీలైన భుజంగరావు, తిరుపతన్న రిమాండ్ రిపోర్టులో పోలీసులు కీలక విషయాలు వెల్లడించారు. ఈ కేసులో అందరికంటే ముందుగా అరెస్టయిన ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు మొదట విచారణకు సహకరించపోయినప్పటికీ తర్వాత మెల్లిగా వివరాలు వెల్లడించారని పోలీసులు వివరించారు. హార్డ్ డిస్కులను డిసెంబరు 4న మూసీలో పడేసినట్లు ప్రణీత్ రావు చెప్పారని పోలీసులు పేర్కొన్నారు. నాగోలు వద్ద మూసీలో హార్డ్ డిస్క్ ముక్కలను పడేసినట్టు ప్రణీత్ రావు వెల్లడించగా అతన్ని తీసుకెళ్లి మరీ వాటి శకలాలు వెలికి తీసినట్టుగా తెలిపారు. ఇక మూసీలో 5 ధ్వంసమైన హార్డ్ డిస్కులతో పాటు మెషీన్‌తో కట్ చేసిన 9 హార్డ్ డిస్క్ ముక్కలను, 6 మెటల్ హార్డ్ డిస్కుల ముక్కలను స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు వెల్లడించారు. ప్రణీత్ రావు చెప్పిన సమాచారంతో ఎస్ఐబీ కార్యాలయంలోనూ పలు ఆధారాలు సేకరించినట్టు సమాచారం. ఎస్ఐబీ కార్యాలయంలో 12 కంప్యూటర్లు, 7 సీపీయూలు, ల్యాప్ టాప్, మానిటర్, పవర్ కేబుళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఎలక్ట్రీషియన్ గదిలోనూ ముక్కలైన హార్డ్ డిస్క్ 6లో

## ఏపీ కాంగ్రెస్ అభ్యర్థుల
# జాబితా విడుదల
- 114 ఎమ్మెల్యే, 5 ఎంపీ స్థానాలకు అభ్యర్థుల ప్రకటన
- కడప ఎంపీ స్థానానికి పోటీ చేస్తున్న షర్మిల



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. మొత్తం 175 అసెంబ్లీ స్థానాలకు గానూ తొలి విడతలో 114 సీట్లకు అభ్యర్థులను ప్రకటించింది. అలాగే 25 ఎంపీ సీట్లకు గానూ 5 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఈ మేరకు అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. అభ్యర్థులను ఖరారు చేసేందుకు ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఇటీవలే ఢిల్లీ వెళ్లారు. పార్టీ నుంచి పోటీ చేయాలనుకుంటున్న ఆశావహుల జాబితాను హైకమాండ్‌కు అందజేశారు. ఆశావహుల నుంచి గెలుపు గుర్రాలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా ప్రకటించింది. ఎంపీ అభ్యర్థుల విషయానికి వస్తే అందరూ ఊహించిన విధంగానే, ముందు నుంచి ప్రచారం 6లో

## కచ్చతీవు రచ్చపై
# లంక స్పందన
**- లోక్‌సభ ఎన్నికల వేళ భారత్‌లో వివాదం**




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత్, శ్రీలంక మధ్య ఉన్న కచ్చతీవు దీవుల అంశంపై ప్రస్తుతం దేశంలో తీవ్ర చర్చ జరుగుతోంది. సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రధాని నరేంద్ర మోదీ లేవనెత్తిన ఈ వ్యవహారం ప్రస్తుతం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. కచ్చతీవు దీవుల గురించి కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ చేసిన విమర్శలతో వివాదం మొదలైంది. ప్రధాని చేసిన వ్యాఖ్యలతో జత కట్టిన బీజేపీ నేతలు కాంగ్రెస్‌పై, తమిళనాడులోని డీఎంకే పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్, డీఎంకే తిరిగి ప్రధాని మోదీ, బీజేపీపై ప్రతి విమర్శలు చేస్తున్నారు. దీంతో లోక్‌సభ ఎన్నికల్లో కచ్చతీవులు కేంద్ర బిందువుగా మారింది. 6లో

# శ్రీ బిక్షేశ్వర ఆలయంలో ఘనంగా ముగిసిన ఎక్కాహం

### అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు



మంథని (ప్రశ్న న్యూస్ ) మంథని పట్టణంలోని తమ్మి చేరు కట్ట వీధిలో గల శ్రీ బిక్షేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం ఎక్కహం కార్యక్రమం ఘనంగా ముగిసింది. మంగళవారం ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన ఎక్కహం ( భజన ) కార్యక్రమం మంగళవారం ఉదయం ఎనిమిది గంటలకు ముగిసింది. 24 గంటల పాటు నిరవధికంగా జరిగిన ఈ భజన కార్యక్రమంలో మంథని పట్టణంలోని అన్ని వాడలకు చెందిన భక్తులు పాలీల వారిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దక్షిణ భారతదేశంలోనే పశ్చిమ ముఖ ద్వారం కలిగిన ఏకైక దేవాలయం మంథనిలో ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంది. మంథనిలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ దేవాలయంలో ప్రతినిత్యం వందలాది మంది భక్తులు అభిషేకం చేయించుకుంటున్నడం విశేషం. బుధవారం ఈ ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విశేషాలు భక్తులు పాల్గొన్నారు. పాల్గున మాసంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఎంతో శ్రేయస్కారమని కార్యక్రమ నిర్వాహకులు కొత్త శ్రీనివాస్, ఒల్లాల విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలోని శివలింగాన్ని ఆలయ పూజారి పల్లి సంజీవ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు మహావాది శివలు అందంగా అలంకరించారు.

# మంథని నియోజకవర్గంలో ఖాళీ అవుతున్న కారు పార్టీ



మంథని( ప్రశ్న న్యూస్ ) అసెంబ్లీ ఎన్నికల నుండి ఇప్పటివరకు మంథని నియోజకవర్గం లోని బిఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ పార్టీకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. బి ఆర్ఎస్ పార్టీ మంథని ఇన్చార్జి వలసలు ఆపడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా విఫలమవుతున్నాయి.ఒకవైపు అసెంబ్లీలో ఓటమి మరొక వైపు మంథని మున్సిపాలిటీ చేయి జారిపోవడం కారు పార్టీ ఖాళీ అవుతుందని అర్థమవుతుంది. అటు తెలంగాణ రాష్ట్రంలో ఇటు మంథని నియోజకవర్గం లో కారు బేజారవుతుంది అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎంపీపీ నుండి మొదలైన వలసలు నేడు మంథని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వరకు కాంగ్రెస్ పార్టీలో చేరుతుండడంతో ఏమి చేయలేని బి ఆర్ఎస్ పార్టీ పరిస్థితి. మరికొద్ది రోజుల్లో పార్లమెంట్ ఎలక్షన్లు ఉండడంతో మరింత మంది కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉంది. చాలామంది బి ఆర్ఎస్ శ్రేణులు మంత్రి శ్రీధర్ బాబు కు టచ్ లో ఉన్నట్టు కీలక సమాచారం. ఈ దెబ్బతో మంథని నియోజకవర్గం లో కారు పార్టీ కనుమరుగు అయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

# తెలుగుదేశం తోనే అభివృద్ధి సాధ్యం

### తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పాసిం సునీల్ కుమార్





**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని గూడూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ అన్నారు.గూడూరు మండలం :- మిట్టాత్మకూరు, పగడాలపల్లి, మంగళపూరు, వెడిచర్ల పంచాయతిల నందు మండల నాయకులు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ అసమర్ధ పాలన గురించి తెలుపుతూ, అధికారంలోకి వస్తే ఉమ్మడి కూటమి అందించబోయే సూపర్ -6 పథకాలు గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు అందించాల్సిన పెన్షన్ ను అందించలేని స్థితిలో ఉంది ఈ ప్రభుత్వం అదేమంటే దానికి టిడిపి ప్రభుత్వం పైన బురద చల్లుతున్నారు. సచివాలయం సిబ్బంది ద్వారా అయినా అందిస్తే పేదలకు అందుతుంది కదా, అందించలకె ఇలా టిడిపి పై అసత్య ప్రచారాలు చేస్తుంది.గత టిడిపి ప్రభుత్వం హయంలో ఈ పంచాయతిలలో కోట్ల రుపాయులతో అభివృద్ధి పనులు చేశామన్నారు..పగడాలపల్లి పంచాయతి నందు 1 కోటి 85 లక్షల రూపాయలతో అభివృద్ధి చేశాము,మంగళపూరు పంచాయతి లో 2 కోట్ల 82 లక్షల రుపాయులకు పైగా అభివృద్ధి పనులు చేశాము అని అన్నారు.మిట్టాత్మకూరు పంచాయతి వైసిపి నుండి నీలంరెడ్డి రఘునాథరెడ్డి, గున్నంరెడ్డి ప్రసాద్ రెడ్డి, సానంపూడి రాజేశర్ రెడ్డి తదితరులను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి ,కొండూరు వెంకటేశ్వర్లు రాజు,పంటా శ్రీనివాసులు రెడ్డి,దుద్దా రాఘవ రెడ్డి,రాధాకృష్ణ రెడ్డి,అల్లూరు కరుణాకర్ రెడ్డి,మట్టం శ్రావని రెడ్డి,పల్లంపర్తి మధు రెడ్డి,యల్లసిరి శ్రీనివాసులు రెడ్డి,బత్తల శ్రీనివాసులు రెడ్డి,పుట్టి వెంకటేశ్వర్లు నాయుడు, నంబూరు వెంకటేశ్వర్లు నాయుడు, గోపాల్ నాయుడు,ముమ్మడి అమరేంద్ర,మారుబోయిన దామోదర్,పెరికల పాపయ్య, నరేంద్ర,మండల నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పిఠాపురంలో అడుగడుగునా బ్రహ్మరథం



**పిఠాపురం (ప్రశ్న న్యూస్)** ప్రతి ఒక్కరినీ కలుస్తూ, సమస్యలు తెలుసుకుంటూ జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించారు. వేశారు. తన భాగంగా మంగళవారం నియోజక వర్గంలోని యు.కొత్తపల్లి, పిఠాపురం రూరల్ మండలాల్లో పర్యటన చేస్తూ ప్రజలతో మమేకమయ్యారు.మత్స్యకార గ్రామాల్లో మహిళలతో ముచ్చటించారు.. 'మా ఇంటికి రా' అని పిలిచిన వారి గడప తొక్కారు ఏళ్ల తరబడి ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వీధి వ్యాపారులను ఆప్యాయంగా పలుకరించడంతో పాటు ఆటోలో ప్రయాణించి ఆటో డ్రైవర్ల సమస్యలు తెలుసుకున్నారు. నియోజకవర్గం యు.కొత్తపల్లి, పిఠాపురం రూరల్ మండలాల



పరిధిలో సుమారు పదికి పైగా గ్రామాల్లో పర్యటించారు. ప్రతి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పవన్ కళ్యాణ్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కటీ పరిష్కారం అయ్యేలా సమష్టిగా కృషి చేద్దామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వాన్ని స్థాపించుకోవాల్సిన ఆవశ్యకతను తెలియచేస్తూ కూటమి అభ్యర్థిగా పిఠాపురం నుంచి తనను ఆశీర్వదించాలని కోరారు.

### - చర్చ్ లో పవన్ ప్రత్యేక ప్రార్ధనలు

ఆంధ్రా బాప్టిస్ట్ సెంటినరీ చర్చ్ లో ప్రత్యేక ప్రార్ధనలతో పవన్ కళ్యాణ్ మంగళవారం పర్యటన ప్రారంభించారు. అనంతరం మాదాపురం, ఇసుకపల్లి, నాగులాపల్లి మీదుగా పొన్నాడ వెళ్లారు. ప్రజలు మాదాపురం నుంచి జనసేనానికి సాదర స్వాగతం పలికారు. మత్స్యకార గ్రామాలు, ఎస్సీ కాలనీల్లో ప్రజలంతా రోడ్ల మీదకు వచ్చి పూల వర్షం కురిపించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. సమస్యలు తెలుసుకుంటూ పవన్ కళ్యాణ్ యాత్ర సుమారు 20 కిలోమీటర్ల మేర సాగింది. ఇసుకపల్లి గ్రామంలో యాత్ర ప్రారంభించే ముందు దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### - ఇల్లు కట్టించండి సర్..

ఇసుకపల్లి, నాగులపల్లి మధ్య రోడ్డు పక్కన కొబ్బరి బొండాల వ్యాపారం చేసుకునే జుత్తుగ తాతబ్బాయి- పవన్ కళ్యాణ్ కు కొబ్బరి బొండాం కొట్టి ఇచ్చారు. అతన్ని కుర్చీలో కూర్చోబెట్టి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మీరు గెలిచాక నేను వ్యాపారం చేసుకునే ప్రాంతంలోనే ఇల్లు కట్టించి ఇవ్వాలని



కోరారు. పొన్నాడలో చారిత్రక దర్గా దర్శనానంతరం సపోటా తోటల వద్ద కౌలు రైతులతో జనసేనాని పవన్ ముచ్చటించారు. కౌలు వివరాలు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పొన్నాడ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు.



మత్స్యకార వాడల్లో కలియతిరుగుతూ వారితో మమేకం అయ్యారు. అప్పుడే పెళ్లి చేసుకున్న జంట మణికంఠస్వామి, అన్నపూర్ణలు పవన్ కళ్యాణ్ ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.



### - ఆటోలో పవన్ ప్రయాణం..

పవన్ కళ్యాణ్ యు.కొత్తపల్లి, కొండెవరం మధ్య కొంతదూరం ఆటోలో ప్రయాణించారు. ఆటో డ్రైవర్ పక్కన కూర్చుని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మీరు అధికారంలోకి రావాలి.. మా సమస్యలు తీరాలని ఆటో డ్రైవర్ కోరారు.మాదాపురం, ఇసుకపల్లి, నాగులపల్లి, పొన్నాడ, మూలపాడు, ఉప్పాడ, కొత్తపల్లి, కొండెవరం గ్రామాల మీదుగా పవన్ కళ్యాణ్ యాత్ర కొనసాగింది. మహిళలు, రైతులు, కార్మికులు, యువత ఇలా అన్ని వర్గాల వారిని పవన్ టచ్



చేశారు. అందరితో ఫోటోలు దిగి, సెల్ఫీలు ఇస్తూ, కరచాలనాలు చేస్తూ ఉత్సాహపరిచారు. పిఠాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నాను. నాకు ఓటు వేసి గెలిపించాలని స్థానిక ప్రజలను పవన్ కళ్యాణ్ కోరారు.

### - పవన్ కళ్యాణ్‌తో కీలక నేతల భేటీ

జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తో పిఠాపురంలో విజయవాడ వెస్ట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి, మాజీ కేంద్ర మంత్రి సుజనా చౌదరి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఆయనతో పాటు కైకలూరు నియోజక వర్గం బీజేపీ అభ్యర్థి కామినేని శ్రీనివాస్ సమావేశం అయ్యారు.

పిఠాపురం టీడీపీ ఇంఛార్జి వర్మ, పెద్దాపురం ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప పిఠాపురం వచ్చి పవన్ తో సమావేశమై పలు అంశాలపై చర్చించారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలను రైతులు పాటించాలి

### పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్

**మంథని( ప్రశ్న న్యూస్ )** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా రైతులు పాటించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మంథని ఏఎంసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ పెద్దపల్లి జిల్లా సహకార అధికారి శ్రీమాలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు కావాల్సిన ఎలక్ట్రానిక్ కాంటాలు, ప్యాడీ క్లీనర్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచామని తెలిపారు. రైతులు శుభ్రమైన వరి ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమగు తాగునీరు, చలువ పందిర్లు, తదితర మౌళిక సదుపాయాలను కల్పించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. పెద్దపల్లి జిల్లా సహకార అధికారి శ్రీమాల మాట్లాడుతూ, రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటను దళారులకు



విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ కు రూ.2203, సాధారణ రకానికి రూ.2183 సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంథని ఏఎంసికి వచ్చిన పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, డిఎం శ్రీకాంత్, తహశీల్దార్ రాజయ్యలను సహకార సంఘం కార్యదర్శి మామిడాల అశోక్



కుమార్, ఏఎంసి సెక్రటరీ సతీష్ లు శాలువాతో సత్కరించినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీకాంత్, ఆర్ఐ రాజిరెడ్డి, సివిల్ సప్లయి డిటి రాజేంద్రప్రసాద్, ఫుడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్చార్జీ మీనాఠాకూర్, ఏఈఓలు శివకుమార్, మాళవిక, సంఘ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏడుచర్లపల్లి పంచాయతీ బూత్ లెవెల్ సభ్యులకు దిశా నిర్దేశం



వాజేడు(ప్రశ్న న్యూస్ ) వాజేడు మండలంలోని ఏడుచర్లపల్లి పంచాయతీలో గల బూతు లెవెల్ సభ్యులతో మమేకమైన ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ బాబు అరికిల్ల వేణు ఏడుచర్లపల్లి బూతు లెవల్ సభ్యులతో మహబూబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కోరుతూ ఏడుచర్లపల్లి బూతు లెవల్ సభ్యులకు దిశ నిర్దేశం చేయడం జరిగింది. రెండు రోజులలో బూతు ఏజెంట్లతో బూతు లెవెల్ సభ్యులతో మీటింగు ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా ప్రచారం మొదలు పెట్టుకుందామని దిశా నిర్దేశం చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ బాబు అరికిల్ల వేణు బట్ట దామోదర్ అంకెనబోయిన నరసింహారావు రామేల్ల శ్రీను రా మెల్ల నరేష్ చెన్నం మోహన్ రావు చెన్నం సేసు కొండ గొర్ల రాంబాబు సోమరాజు గ్రామస్తులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగినది



# వింటర్ బ్లూస్ వేధిస్తుంటే..




శీతకాలం రాగానే కొందరిలో తెలియని నీరసం ఆవహిస్తుంది. ప్రతి చలికాలం ఇలానే జరుగుతుంటే.. సీజనల్ ఎఫెక్టివ్ డిజార్డర్ (ఎస్ఏడీ)కు గురవుతున్నట్టు లెక్క. దీన్నే ఆంగ్లంలో **'వింటర్ బ్లూస్' అంటారు. ఈ రుగ్మత లక్షణాలు..**మనసులో అకారణ బాధ, నిరుత్సాహం, నిరాసక్తత, అతిగా తినడం, వేగంగా బరువు పెరగడం, అధిక కార్బొహైడ్రేట్లు ఉన్న ఆహారం తీసుకోవాలనే కోరిక కలగడం, అతి నిద్ర, అలసట.. సీజనల్ ఎఫెక్టివ్ డిజార్డర్‌ను సూచించేవే.చలికాలంలో సూర్యకాంతి తగ్గడం వల్ల శరీరంలోని జీవగడియారం పని తీరుకు అంతరాయం కలుగుతుంది. దీన్నొక కారణంగా చెప్పవచ్చు. ఎండ తక్కువగా తగలడం వల్ల రక్తంలో సెరటోనిన్‌గా పిలిచే ఫీల్‌గుడ్ హార్మోన్ స్థాయిలు తగ్గిపోతాయి. ఫలితంగా నిరుత్సాహం, కుంగుబాటు ఆవహిస్తాయి. వంశ పారంపర్యంగానూ వచ్చే ఆస్కారం ఉంది. లోపం ఇదే.. ప్రధానంగా విటమిన్-డి తక్కువగా ఉండే ఆహారం తీసుకునే వారు దీని బారిన పడతారు.జాగ్రత్త పడాల్సిందే.. శీతకాలంలో వచ్చే ఈ సమస్యల్ని అశ్రద్ధ చేస్తే తీవ్ర అనారోగ్యానికి దారితీయవచ్చు. నలుగురిలో కలవ లేకపోవడం, ఆఫీసులో సరిగ్గా పనిచేయలేకపోవడం ప్రధాన లక్షణాలు. మద్యం, మాదకద్రవ్యాలకు అలవాటు పడవచ్చు. అకారణ దుఃఖం, ప్రతికూల ధోరణులు, ఆత్మహత్య ఆలోచనలు వెంటాడుతాయి.విటమిన్-డి మాత్రలతో పాటు యాంటీ డిప్రెసెంట్స్ ఇస్తారు. వివిధ థెరపీల ద్వారా వైద్యులు చికిత్స చేస్తారు. వ్యాయామం, సమ తులాహారమూ ముఖ్యమే.

# అకుశలాలు చివరికి దుఃఖాన్నే తెచ్చిపెడతాయి..



కుశల కర్మలు అంటే మంచి పనులు. అకుశల కర్మలు అంటే చెడ్డ పనులు. ప్రతి మనిషి మనస్సులో, ఆలోచనల్లో ఈ రెండూ ఉంటాయి. పుట్టుకతోనే 'వీరు మంచివారు' 'వీరు చెడ్డవారు' అని విభాగించుకుని పుట్టరు. వ్యక్తిగా, సామాజికంగా పెరిగిన కొద్దీ మనలో ఈ భావాలు పెరుగుతాయి. కుశల ధర్మాలు మనకి శాంతిని ఇస్తాయి. అకుశలాలు చివరికి దుఃఖాన్నే తెచ్చిపెడతాయి.అయితే మనిషి దుఃఖంలేని కుశల మార్గంలోనే నడవడం ఏదోఒక క్షణంలోనో, రోజులోనో జరిగే పని కాదు. ఎంత సాధన చేసి మంచిగుణాలు అలవర్చుకున్నా ఏదో క్షణంలో బుద్ధుడు చెప్పినట్లు చిటికె వేసినంత కాలంలో%--% అకుశలం వచ్చి ఆవహించేస్తుంది. కాబట్టి మనిషి కుశల చిత్తంతో మెలగాలంటే నిరంతరం అదే ధ్యాసలో ఉండాలి. నడవాలి. ఒక్కరు కాదు, ఇద్దరు కాదు ఎందరో భిక్షువులు ఎంతెంతో సాధన చేసినవారు కూడా ఆ చిటికెల కాలంలోనే దారి తప్పేవారు. ఈ విషయంలో ఎందరో బుద్ధుని దగ్గరకు వచ్చి...'భగవాన్! మా చిత్తాన్ని నిలుపుకోలేకపోతున్నాం. ఏదో క్షణంలో చెడ్డ భావాలు వచ్చి పడుతున్నాయి.వానినుండి ఎలా బైటపడగలం" అని అడిగేవారు. అప్పుడు బుద్ధుడు... 'మీరు అందుకోసం నిరంతరం పది సాధనా మార్గాల్లో ఉండాలి' అంటూ వాటి గురించి చెప్పాడు. అప్రమత్తంగా ఉండటం, సోమరితనంతో గడపడం, అతిగా కోరుకోవడం, ఎంత లభించినా ఇంకా, ఇంకా కావాలి అనే అసంతృప్తి నిరంతరం నిర్లక్ష్యంగా ఉంచే అజాగ్రత్త, ఏ విషయాన్నైనా లోతుగా గ్రహించకపోవడం వల్ల కూడా అవగాహనాలేమి, చెడ్డవారి స్నేహం, వీటితోపాటుగా జాగరూకతను నిరంతరం పెంచుకోకపోవడం చెడ్డవారిని అనుసరిస్తూ, అకుశల కర్మలే శిక్షపొందుతూ ఉంటే.. ఈ పది కార్యాల వల్ల మనిషితో అకుశల ఆలోచనలు పెరుగుతాయి. అకుశల ఆచరణలు జరుగుతాయి. అలాంటి వానికి సంపద నష్టం, కీర్తి నష్టం, ప్రజ్ఞ నష్టం, సకలం నష్టం. దీనివల్ల దుఃఖం. అలాగే కుశల ధర్మాలు పెరగాలంటే ప్రమత్తతను వీడి అప్రమత్తతతో సోమరితనాన్ని వదిలి ఉండాలి. పట్టువదలని సాధనలో ఉండాలి. అధిక కోర్కెల్ని వదిలి, బతకడానికి సరిపడు మితమైన కోర్కెలు (అల్పేచ్ఛ) కలిగి ఉండాలి. సంతృప్తి కలిగి, జాగరూకతతో మెలగాలి. ప్రతి విషయం పైనా మంచి అవగాహన పెంపొందించుకోవాలి.

మంచిని చేకూర్చే మంచి మిత్రులతోనే స్నేహం చేయాలి. మంచివారిని అనుసరించాలి. మంచి కర్మల శిక్షణ పొందాలి. ఈ పది కార్యాల వల్ల మనిషిలో కుశల ఆలోచనలు పెరుగుతాయి. కుశల ధర్మాలు ఉద్భవిస్తాయి. కుశలాచరణ కలుగుతుంది. అలాంటి వారికి సంపద నష్టం కాదు. కీర్తికి నష్టం రాదు. ప్రజ్ఞ దిగజారిపోదు. దుఃఖం దరికే రాదు. అని చెప్పాడు బుద్ధుడు. ఇలా ప్రతి వ్యక్తి తనను తాను తీర్చిదిద్దుకుంటే, అది వ్యక్తికి, సంఘానికి, దేశానికి, ప్రపంచానికి మేలు అని బోధించిన తథాగత బుద్ధునికి జేజేలు!

# ఈ తమ్ముడు మళ్లీ దొరకడు!



'ఇమ్ముగ చదువనినోరును, అమ్మాయని పిలిచి అన్నమడుగని నోరున్, తమ్ముల పిలువని నోరును...'' అన్న సుమతీ శతకంలోని పద్యం గురించి తెలుసుకుంటున్నాం. లోకంలో స్నేహితులు ఎక్కడికెళ్ళినా దొరుకుతారు. చిన్నతరగతులనుంచీ, కళాశాలలు ...ఆ తరువాత ఉద్యోగాల్లో ...అలా అన్ని స్థాయుల్లో, అన్ని ప్రాంతాల్లో, అన్ని వేళ ల్లో దొరుకుతారు. పెళ్ళిళ్ళు తదితరాలతో బాంధవ్యాలు కలిసి బంధువులు కూడా కొత్తగా దొరుకుతుంటారు. పుట్టగానే పరమేశ్వరుడిచ్చిన బంధుత్వం మాత్రం అమ్మానాన్నలతోనే. వాళ్ళ ఆఖరి ఊపిరి వరకు వాళ్ళు కోరుకునేది, నీవు వాళ్ళకు ఏదో చేయాలని కాదు, నీకు వాళ్ళేం చేయగలరని...! ఆ ఆర్తి సహజంగా వాళ్లకు తప్ప వేరెవరికీ ఉండనే ఉండదు. అటువంటి వాటిలో ఒకటి అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళతో ఉండే అనుబంధం. నాతో కలిసి పుట్టిన వాళ్ళతో అనుబంధం అపూర్వం. నా తమ్ముడు ఈ జన్మకంతటికీ వాడే నా తమ్ముడు. అక్క ఈ జన్మకు ఆమే అక్క. నేను చాలామందిని చెల్లెళ్ళగా చూడవచ్చు. కానీ మా అమ్మానాన్నల కడుపున నాతో కలిసి పుట్టిన చెల్లి అదొక్కతే. దానితో సమానం మాత్రం ఎవరూ కారు, కాలేరు. వాచికంగా.. ఆమె నా చెల్లెలి తో సమానం అంటాం. కానీ ఆమె స్థానాన్ని భర్తీ చేయడం మాత్రం సాధ్యం కాదు. తోడబుట్టినవాడు అంటే ఆ అనుబంధం మరొకరితో ఉండదుగాక ఉండదు. శ్రీ రామాయణం లో రావణాసురుడు ప్రయోగించిన శక్త్యాయుధం ఒకటి లక్ష్మణుడిని తాకి ఆయన కిందపడి మూర్ఛిల్లాడు. యుద్ధంలో ఉన్న రాముడు వెంటనే వచ్చి తమ్ముణ్ణి పట్టుకుని బావురుమని ఏడ్చాడు. "దేశేదేశే కళత్రాణి దేశేదేశే చ బాంధవః తం తూ దేశ నా పశ్యామి యాత్ర భ్రాత్ర సహోదరః" అన్నాడు. భార్య దొరుకుతుంది, బంధువులు ఎక్కడికెళ్ళినా దొరుకుతారు. కానీ వాడొక్కడే ఈ జీవితానికి. అంత అపురూపం రా అన్నదమ్ములు. నువ్వే లేకపోతే నాకెందుకురా ఈ రాజ్యాలు, ఈ సుఖాలు? నాకోసం అడవికి వచ్చావు, నా కోసం యుద్ధానికి వెళ్లావు, నువ్వే పడిపోయిన నాడు నాకు మిగిలిన సుఖాలు అన్నీ ఏకమై తిరిగి లభించినా, వాటివల్ల ప్రయోజనమేమిటి?" అని అడిగాడు. తోడబుట్టినవాడు వెళ్ళిపోయిన తరువాత బతుకు శూన్యమని భావించాడు. రామలక్ష్మణ భరత శత్రుఘ్నులు నలుగురూ పట్టాభిషేక సమయానికి బతికే ఉన్నారు. వాలి సుగ్రీవుల్లో వాలి మరణించాడు. రావణ కుంభకర్ణులు ఇద్దరూ పోగా విభీషణుడొక్కడు మిగిలాడు. రామలక్ష్మణ భరత శత్రుఘ్నుల మైత్రీబంధం చూసి అక్కడే ఉన్న విభీషణుడు 'మేం మా సోదరులతో ఇలా బతకలేక పోయాం...' అని చాటుగా కళ్ళొత్తుకున్నాడు. సుగ్రీవుడి కళ్ళు చెమర్చాయి. అన్నగారు బాగా పెద్దవాడయి పోయిన తరువాత కూడా నెమ్మదిగా వాహనం దిగుతుంటే తమ్ముళ్ళు గబగబా వెళ్ళి చెయ్యి ఆసరాగా ఇచ్చి 'అన్నయ్యా! జాగ్రత్త' అంటూ తీసుకువస్తుంటే, ఏ విషయమైనా అన్నయ్యకు చెప్పి చేస్తుంటే.. తమ్ముళ్ళ మంచీచెడూ విచారించే అన్నయ్య ఎప్పుడూ వాళ్ళకు తోడుగా ఉంటే అసలు ఆ ఇంట ఎంత ఆరోగ్యం, ఎంత ఆయుర్దాయం ఉంటుందో... ఆ రక్తసంబంధం ఉన్నవాళ్లు కలుసుకోవడం ఎంత సంతోషంగా ఉంటుందో..!!!

# దోమలు మన దగ్గరకే రాకుండా ఉండాలంటే ఏం చేయాలంటే?



సాయంత్రమైందంటే చాలు పరుగెత్తుకొస్తాయి దోమలు. చెవుల పక్కన చేరి వాటి భాషలో హలో చెబుతుంటాయి. కుట్టి కుట్టి రక్తాన్ని పీల్చేస్తుంటాయి. అంతటితో అయి పోతుందా.. లేనిపోని రోగాలను కూడా అంటి స్తాయి. అందుకే దోమ తెరలు, ఆల్ అవుట్‌లు, రకరకాల ప్రయోగాలతో దోమల్ని దూరం పెట్టేందుకు ప్రయత్నిస్తుంటాం. ఇవన్నీ సరే.. మనం ఎక్కడున్నా సరే అసలు దోమలు మన దగ్గరకే రాకుండా ఉండాలంటే ఏం చేయాలని చాలా మంది అనుకునే ఉంటారు. తాజాగా శాస్త్రవేత్తలు కూడా ఇదే ఆలోచనపై పరిశోధన చేశారు. 4 రకాల రంగుల బట్టలు వేసుకుంటే దోమలు మనల్ని కాస్త తక్కువగా కుడతాయని, ఇంకో 4 రకాల రంగుల బట్టలేసుకుంటే మాత్రం 'అంతే' సంగతులని కనుగొన్నారు. ఆ రంగుల కథేంటో, దోమలు రంగులను ఎలా గుర్తిస్తు న్నాయో తెలుసుకుందాం. మనుషులు విడుదల చేసే కార్బన్ డై ఆక్సైడ్, చెమట వాసన, శరీర ఉష్ణోగ్రతను గుర్తించాక నేరుగా మనుషుల దగ్గరకు దోమలు వస్తున్నాయని ఇదివరకే కనుగొన్నారు. తాజా పరిశోధనలో నాలుగో అంశాన్ని కూడా శాస్త్రవేత్తలు గుర్తించారు. అదే 'రంగు'. చెమట, కార్బన్ డై ఆక్సైడ్ వాసన గుర్తించనంత వరకు మనుషులున్నా, ఇంకేమున్నా దోమలు పట్టించుకోలేదని.. కానీ వాటి వాసనను పసిగట్టాక మాత్రం ఆ వాసన వస్తున్న వైపు ఎగురుతున్నాయని గుర్తించారు. అయితే ఇందులోనూ ఇంకో ఆసక్తికరమైన అంశాన్ని కనుగొన్నారు. వాసన వచ్చే ప్రాంతంలో ఎరుపు, నారింజ, నలుపు, సియాన్ రంగులవైపు దోమలు ఎక్కువగా వెళ్లాయని.. ఆకుపచ్చ, ఊదా, నీలం, తెలుపు రంగులను పట్టించుకోలేదని గమనించారు.మనుషుల శరీరం దోమలకు ఎరుపు%--%నారింజ రంగు రూపంలో కనిపిస్తుందని, అందుకే నేరుగా మన దగ్గరకు వచ్చేస్తాయని తెలుసుకున్నారు. మన శరీర ఛాయతో వాటికి సంబంధం లేదని, అన్ని శరీరాలూ వాటికి ఎరుపు%--%నారింజ రంగులోనే కనిపిస్తాయని చెబుతున్నారు. కాబట్టి ఎరుపు, నారింజ, నలుపు, సియాన్ రంగుల బట్టలు వేసుకుంటే మన శరీర రంగుకు ఆ బట్టల రంగు తోడై దోమలు మరింత ఎక్కువగా మన దగ్గరకు వస్తాయని అంటున్నారు. ఆకుపచ్చ, ఊదా, నీలం, తెలుపు రంగుల బట్టలు వేసుకుంటే కాస్త తక్కువగా ఆకర్షితమవుతాయని వివరిస్తున్నారు. పరిశోధన కోసం ఒక్కో దోమను ఒక్కో టెస్ట్ చాంబర్‌లో పెట్టి మరీ శాస్త్రవేత్తలు పరీక్ష చేశారు. ఈ చాంబర్‌లలోకి రకరకాల వాసనలు పంపారు. అదే సమయంలో రకరకాల రంగులను ప్రదర్శించి చూశారు. ఎలాంటి వాసన లేనప్పుడు చాంబర్‌లో ఎలాంటి రంగును ప్రదర్శించినా దోమలు పట్టించుకోలేదు. కార్బన్ డై ఆక్సైడ్‌ను పంపాక ఆకుపచ్చ, నీలం, ఊదా రంగులను ప్రదర్శించినా పెద్దగా స్పందించలేదు. కానీ కార్బన్ డై ఆక్సైడ్‌తోపాటు ఎప్పుడైతే ఎరుపు, నారింజ, నలుపు, సియాన్ రంగులను ప్రదర్శించారో ఆ రంగుల వైపు వెళ్లడం గమనించారు. మామూలుగా మనం రోడ్డుపై వెళ్తున్నప్పుడు మంచి బిర్యానీ వాసన వస్తే 'ఎక్కడినుంచబ్బా' అని అటూ ఇటూ చూస్తాం. దోమలు కూడా కార్బన్ డై ఆక్సైడ్ వాసన రాగానే 'వాటి బిర్యానీ' ఎక్కడని చూస్తాయని శాస్త్రవేత్తలు సరదాగా చెప్పారు. శాస్త్రవేత్తలు తమ చేతికి రకరకాల గ్లోవ్స్ వేసుకొని కూడా పరిశీలించారని, అందులోనూ ఎరుపు, నారింజ, నలుపు, సియాన్ రంగు గ్లోవ్స్ వైపు దోమలు ఎక్కువగా వెళ్లాయని.. ఆకుపచ్చ, ఊదా, నీలం, తెలుపు రంగుల గ్లోవ్స్‌ను పట్టించుకోలేదని తెలిపారు. దోమలు వాటి ఆహారాన్ని ఎలా వెతుకుతాయో తెలుసుకోవడానికి ఇది తొలిమెట్టేనని, మనుషుల శరీరం నుంచి వచ్చే వాసనలను ఎలా అవి గుర్తిస్తున్నాయో తెలుసుకోవాల్సి ఉందని చెప్పారు.

# ఆ ఊరే ఓ సైన్యం..

## ఉగ్గిపాలతో పాటు ధైర్యాన్ని నూరి పోస్తూ..





ముగడ(బాడంగి)/విజయనగరం: ఆ గ్రామ తల్లులు తమ పిల్లలకు ఉగ్గిపాలతో పాటు ధైర్యాన్ని నూరిపోస్తున్నారు. దానినే ఊపిరిగా మారుస్తున్నారు. వీరులుగా తీర్చిదిద్దుతున్నారు. క్రమశిక్షణ అలవాటు చేస్తూ భరతమాత సేవకు సిద్ధం చేస్తున్నారు. యుక్తవయసు రాగానే సరిహద్దులో సేవలందించేందుకు పంపిస్తున్నారు. అందుకే.. ఆ ఊరే ఓ సైన్యంగా మారింది. ధైర్యసాహసాలతో శత్రుదేశ సైనికుల్లో వణుకుపుట్టించే మిలటరీ వీరులకు పుట్టినిల్లుగా మారిన ముగడ గ్రామంపై ఈ వారం 'సాక్షి' సండే స్పెషల్. ఈ గ్రామం పేరుచెబితే ఠక్కున గుర్తొచ్చేది సైనికులే. గ్రామంలో సుమారు 983 కుటుంబాలు నివసిస్తుండగా.. 200 మంది ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్, బీఎస్ఎఫ్ దళాల్లో పనిచేస్తున్నారు. నాలుగువేల మంది జనాభా ఉన్న గ్రామంలో రెండువేల మందివరకు విద్యావంతులు ఉన్నారు. గ్రామ యువత క్రమశిక్షణకు మారుపేరు. స్వాతంత్ర్యం వచ్చిన నుంచి గ్రామానికి చెందిన యువకులు సైన్యంలో సేవలందిస్తూ వస్తున్నారు.తల్లులు ధైర్యాన్ని నింపుతూ పిల్లలను పెంచుతుంటే... తండ్రులు దేశ సేవలో తరలించేలా ప్రోత్సహిస్తున్నారు. త్రివిధ దళాల్లో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు యువతకు దిశానిర్దేశం చేస్తున్నారు. చిన్నప్పటి నుంచే శారీరక దారుఢ్యం పెంచుకునేలా తర్ఫీదునిస్తున్నారు. రక్షణ దళాల్లో చేరేందుకు అవసరమైన విజ్ఞానాన్ని పెంపొందిస్తున్నారు. చైతన్యం నింపుతున్నారు.గ్రామానికి చెందిన దాదాపు 63 మంది త్రివిధ దళాల్లో పనిచేసి ఉద్యోగవిరమణ పొందారు. మరికొందరు కల్నల్, లెఫ్టినెంట్ కల్నల్, సేబేదార్ వంటి కేడర్‌లలో పనిచేస్తున్నారు. స్వర్గీయ చప్ప సూర్యనారాయణ (వైద్యాధికారి)గా పనిచేయగా, స్వర్గీయ కోటస్వామినాయుడు, తెంటు స్వామినాయుడు కల్నల్‌గా సేవలందించారు. ప్రస్తుతం యమాల శ్రీనివాసరావు రాజస్థాన్ కోటిలో సుబేదార్‌గా పనిచేస్తుండగా, చొక్కాపు విజయ్‌కుమార్ అస్సాంలో కెప్టెన్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. మత్సరాము మద్రాస్ ఇంజినీరింగ్ సర్వీస్‌లో పనిచేసి రిటైర్ అయ్యారు. వైమానికాదళంలో వివిధ క్యాడర్లలో పనిచేసి రిటైర్ అయినవారిలో మత్స మురళీధరరావు, మత్సరాము ఉన్నారు. మత్సరాము కొడుకు వైమానిక దళంలోనే విధులు నిర్వర్తిస్తున్నారు.ముగడలో సైనికులు స్వయంగా ఓ గ్రంథాలయాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో దినపత్రికలతో పాటు గ్రామ యువత పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం ఈ గ్రంథాలయమే ఉద్యోగాల సాధనకు బాసటగా నిలుస్తోంది. విజ్ఞానం పంచుతోంది.దేశానికే కాదు.. తమ గ్రామానికి సైనికులు సేవలందిస్తున్నారు. వివిధ పర్వదినాల్లో గ్రామానికి చేరకుని పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నారు. సొంత డబ్బులతో రోడ్లు బాగుచేస్తున్నారు. మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందిస్తున్నారు. అందుకే...గ్రామం ఎప్పుడు చూసినా పరిశు భ్రంగా కనిపిస్తుంది. స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాలను ఘనంగా జరుపుతారు. దేశభక్తిని ప్రదర్శిస్తారు.స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో మిలటరీలో చేరేందుకు యువకులు భయపడేవారు. అప్పట్లో గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు యామల స్వామినాయుడు మిలటరీలో చేరేలా యువతను ప్రోత్సహించారు. సొంత బావమరిది కోట స్వామినాయుడు మిలటరీలో చేరేలా శిక్షణ ఇచ్చారు. ఆయన కల్నల్ స్థాయికి ఎదిగి గ్రామ యువతకు మార్గదర్శకంగా నిలిచారు. సైన్యంలో చేరేలా యువతకు స్ఫూర్తిమంత్రం బోధించారు. అప్పటి నుంచి గ్రామ యువత దేశ సేవకు పునరంకితమవుతూనే ఉంది.ఆర్మీలో చేరడం గర్వంగా ఉంది. వివిధ క్యాడర్లలో పనిచేశాను. ప్రస్తుతం రాజస్తాన్‌లోని కోటలో సుబేదార్‌గా విధులు నిర్వర్తిస్తున్నా. నా తల్లిదండ్రులు నిరక్షరాస్యులైనా..

చదువులో ప్రోత్సహించారు. వారిచ్చిన నైతిక మద్దతుతోనే సైన్యంలో చేరాను. వైమానిక దళంలో పనిచేయడం నా అదృష్టం దేశరక్షణలో భాగంగా త్రివిధ దళాల్లో ఒకటైన వైమానికదళంలో ఫిట్టర్‌గా, వర్క్‌డ్ ఆఫీసర్‌గా పనిచేసి రిటైర్ అయ్యాను. కోరుకొండ సైనిక్ స్కూల్‌లో చదివిన వెంటనే ఎయిర్‌ఫోర్స్‌కు సెలక్టయ్యాను. నా తండ్రి మత్ససూర్యనారాయణ మద్రాస్‌లో డాక్టర్ కోర్స్ చదివారు. ఆయన ప్రోత్సాహంతోనే వైమానిక దళంలో చేరాను. దేశానికి సేవచేసే భాగ్యం కలగడం నా అదృష్టం.

# ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

## పోలీసు కవాతులో ఒకటో, టూ టౌన్ సిఐ లు



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్ )** రాజ్యాంగబద్ధంగా లభించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా శాంతియుత వాతావరణం లో వినియోగించుకోవాలని గూడు రెండో పట్టణ సీఐ రవి కిరణ్ సూచించారు. 2024 జనరల్ ఎలక్షన్స్ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, గూడూరు డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో గూడూరు ఒకటో పట్టణం, రెండో పట్టణం సీఐ లు పాపారావు,రవి కిరణ్ లు, సిబ్బంది, 100 మంది బి ఎస్ ఎఫ్ సిబ్బందితో కలిసి గూడూరు ఒకటో పట్టణం పరిధిలోని కటకరాజ వీధి, సివిసి పార్క్ రోడ్, రాజా వీధి, కుమ్మరి వీధి, మార్కెట్ సెంటర్, ఐ సి ఎస్ రోడ్, సొసైటీ కాలని అదే విధంగా గూడూరు రెండో పట్టణ పరిధిలోని అడవి కాలని, చవటపాలెం, బేల్దారి కాలని, దిగువ వీరారెడ్డిపల్లి, ఎగువ వీరారెడ్డి పల్లి, కోర్ట్ సెంటర్ లలో కవాతు ,రూట్ మార్చ్ చేశారు. ఈ సందర్భంగా ఓటర్లందరికి స్వేచ్ఛగా ఓటు వినియోగించుకొనుటకు, శాంతి భద్రతలు పట్ల నమ్మకం, భరోసా కల్పిస్తూ అవగాహన కల్పించారు.

# సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధి నెలవల విజయశ్రీ తోనే సాధ్యం

## మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు

## నెలవల విజయశ్రీ కుఅండగా నిలవండి

## సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధికి అవకాశమివ్వండి



**ఓజిలి (ప్రశ్న న్యూస్)** సూళ్లూరుపేట నియోజకవర్గం , ఓజిలి మండలం అభివృద్ధి నెలవల విజయశ్రీ తోనే సాధ్యం అని తెదేపా మండల అధ్యక్షులు గుజ్జుల పూడి విజయ్ కుమార్ నాయుడు అన్నారు.సీఎం జగన్‌రెడ్డి నియం తృత్వాన్ని భరించలేక వైసీపీ నాయకులు ఆ పార్టీని వీడు తున్నారని, త్వరలోనే వైసీపీ ఖాళీ కావడం ఖాయమని తెలి పారు. అప్పులకుప్పగా మార్చిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని రాష్ట్రప్రజలకు అర్థమైందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం ప్రతిఒక్కరిని మోసం చేసిందని ఆయన అన్నారు.రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో నారా చంద్రబాబు నాయుడు ని సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ గెలిపించి అభివృద్ధికి పాటుపడాలని ప్రజలకు పిలుపునిచ్చారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సూళ్లూరుపేట నియో జకవర్గ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ నెలవల విజయశ్రీ కు ప్రతి ఒక్కరు అండగా నిలవా లని తెలిపారు.రాను న్న ఎన్నికల్లో డాక్టర్ నెలవల విజయశ్రీ సైకిల్ గుర్తుపై ఓటువేసి సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని ఓజిలి మండలాన్ని అభివృద్ధికి మ రోసారి అవకాశం ఇవ్వాలని కోరారు.ఒక్క ఛాన్స్ పేరుతో ముఖ్యమంత్రి జగన్ మోహన్రెడ్డి రాష్ట్రం వందేళ్లువెనక్కు వెళ్లేలాచే శారని రాష్ట్రంలో మరలా అభివృద్ధి జరగాల న్నా, సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని మరింత వేగంగా ముందుకు వెళ్లాలన్న టీడీపీకి అండగా నిలవాలని ఆయన కో రారు.

# బాబుతోనే ప్రజల భవిష్యత్తుకు భరోసా

## మాజీ ఎమ్మెల్యే సతీమణి పాశిం సంధ్యారాణి



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)** చంద్రబాబుతోనే ప్రజల భవిష్యత్తుకు భరోసా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే సతీమణి పాశిం సంధ్యారాణి అన్నారు. మంగళవారం ప్రజాగళం యాత్ర సూపర్ 6 పథకాల గురించి ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో బాగంగా గూడూరు పట్టణం వరదా నగర్ పోలయ్య నాయుడు మట్టం నందు స్థానిక నాయకులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్



కుమార్, వీరుబోయిన వెంకటేశ్వర్లు,నిమ్మకాయల నరసింహులు,కాకాని తిరుపాలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆనంతరం ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ తో మన రాష్ట్రంను నాశనం చేసిన ఈ వైకాపా ప్రభుత్వ పాలన గురించి తెలుపుతూ, రాష్ట్రం , గూడూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు , తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ రావాలని తెలిపుతూ,ఉమ్మడి కూటమి సూపర్ 6 పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ప్రజల భవిష్యత్తుకు భరోసా, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అంది న్యాయం జరగాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. కావున రానున్న ఎన్నికల్లో కురుపాం నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరేయడానికి ప్రజలు, మహిళలు, యువత సహకరించాలని కోరారు.

# అవ్వ ఎలా వున్నారు ఆరోగ్యం ఎలా ఉంది

## ప్రచారంలో దూసుకుపోతున్న పాశిం సునీల్ కుమార్

## ప్రజాగళం యాత్ర- సూపర్ 6 పథకాలు

## తెలుపుతున్న ముమ్మర ప్రచారం

## ప్రచారంలో భారీగా పాల్గొన్న తేదేపా నాయకులు

## కార్యకర్తలు అభిమానులు మహిళలు





**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)** ఎన్నికల ప్రచారంలో భాగంగా గూడూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ప్రచారంలో ప్రత్యర్థులకు అందనంత దూరంలో ముందుకు దూసుకెళ్తున్నారు. సోమవారం గూడూరు మండలం విందూరు, రామలింగాపురం, సంతదాసుపల్లి పంచాయతిల నందు మండల నాయకులు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ అసమర్థ పాలన గురించి తెలుపుతూ, అధికారంలోకి వస్తే ఉమ్మడి కూటమి అందించబోయే సూపర్ -6 పథకాలు గురించి తెలుపుతూ జోరుగా ప్రచార కార్యక్రమంలో గూడూరు తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ రోజు పేదలకు అందించాల్సిన పెన్షన్ ను కూడా ప్రభుత్వం వారికి అందించలేని స్థితిలో ఉంది. అదేమంటే దానికి తేదేపా ప్రభుత్వం పైన బురద చల్లుతున్నారు. గత తేదేపా ప్రభుత్వం హయంలో ఈ పంచాయతిలలో కోట్ల రుపాయులతో అభివృద్ధి పనులు చేసాము , ఈ ప్రభుత్వం అవచ్చిన తరువాత ఇక్కడ ఒక్క అభివృద్ధి పని అయిన చేసిందో లేదో మీకు తెలియాలి. విందూరు పంచాయతి నందు 4 కోట్ల రుపాయులతో అభివృద్ధి చేశాము,రామలింగాపురం పంచాయతి నందు 2 కోట్ల రుపాయులపైగా అభివృద్ధి చేశాము. గిరిసాస్త్రివారి కండ్రిగ లో 31 లక్షల రుపాయులతో వాటర్ ట్యాంక్ నిర్మించామని ఆయన అన్నారు. సంతదాసుపల్లి పంచాయతి లో 3 కోట్ల రుపాయులకు పైగా అభివృద్ధి పనులు చేశాము అని అన్నారు. ప్రచార కార్యక్రమంలో రామలింగాపురం పంచాయతి వైసిపి నుండి కంచి శేఖర్ రెడ్డి,ఆరికల వెంకటేశ్వర్లు రెడ్డితల్లా పెంచల్ రెడ్డి, గిరిసాస్త్రి వారి కండ్రిగ నుండి అట్ల శ్రీనివాసులు రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి తదితరులను పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అరు%శీ%దతియ వాడ వైసిపి నుండి అడసనపల్లి బాలక్రిష్నయ్య అధ్వర్యంలో కుటుంబాల వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర రెడ్డి ,కొండూరు వెంకటేశ్వర్లు రాజు,ఎగిరేడ్డి మల్లికార్జున్ రెడ్డి,బొమ్మిరెడ్డి పెంచల రెడ్డి,దొడ్డగ నారాయణ రెడ్డి, పట్టాభి రెడ్డి,రామలింగారెడ్డి,కృష్ణ రెడ్డి,దుద్దా రాఘవ రెడ్డి,రాధాకృష్ణ రెడ్డి,అల్లూరు కరుణాకర్ రెడ్డి,మట్టం శ్రావని రెడ్డి,పల్లంపర్తి మధు రెడ్డి,శ్రీనివాసులు రెడ్డి,ఇనుకుర్తి మల్లికార్జున్ నాయుడు,ముమ్మడి అమరేంద్ర మండల నాయకులూ కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తుల ఇళ్ల వద్ద భద్రాద్రి కల్యాణ తలంబ్రాలు

## - ప్రత్యేకమైన రాములోరి తలంబ్రాలు పొందడానికి రూ.151 చెల్లించండి

## - ఆర్టీసీ డిప్యూటీ సి టి ఎమ్ మధుసూదన్

**హైదరాబాద్(ప్రశ్న న్యూస్** శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలాంలో నిర్వహించే శ్రీ సీతారామచంద్రుల కల్యాణోత్సవ తలంబ్రాలను అందజేయాలని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ ఆర్టీసీ) యాజమాన్యం నిర్ణయించింది. గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా తెలంగాణ దేవాదాయ శాఖ సహకారంతో రాములోరి కల్యాణ తలంబ్రాలు భక్తుల ఇళ్లకు చేరవేసే పుణ్యకార్యానికి శ్రీకారం చుట్టారు. ఈ ప్రత్యేక తలంబ్రాలు కావాలనుకునే భక్తులు రూ. 151 చెల్లించి టీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్ సెంటర్లలో తమ వివరాలను నమోదు చేసుకోవాలి. శ్రీ సీతారామచంద్రుల కల్యాణోత్సవం అనంతరం టీఎస్ ఆర్టీసీ ఈ తలంబ్రాలను భక్తులకు అందజేయనుంది. రెండేళ్ల క్రితం ఈ ప్రత్యేక తలంబ్రాలను భక్తుల ఇంటికి చేర్చాలని టీఎస్ఆర్‌టీసీ యాజమాన్యం నిర్ణయించింది. ఈ ప్రయత్నానికి భక్తుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ సంస్థపై ఉన్న నమ్మకంతో భక్తులు భారీ సంఖ్యలో తలంబ్రాలను బుక్ చేసుకుంటున్నారు. 2022లో సుమారు 89 వేల మంది భక్తులకు తలంబ్రాలు బుక్ అయ్యాయని, గతేడాది 1.17 లక్షల మంది భక్తులకు తలంబ్రాలు ఇచ్చామని డిప్యూటీ సి టి ఎమ్ మధుసూదన్ తెలిపారు. భద్రాద్రిలో ఈ నెల 17న జరిగే శ్రీరామనవమి వేడుకలకు హాజరుకాలేని భక్తులు ఈ సేవలను వినియోగించుకోవాలని ఏ టి ఎమ్ వెంకట నారాయణ సూచించారు. కంపెనీ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు కూడా భక్తుల నుండి నేరుగా ఆర్డర్‌లను స్వీకరిస్తారని ఆయన తెలిపారు. తలంబ్రాల సేవను పొందాలనుకునే భక్తులు టీఎస్ ఆర్టీసీ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ జగన్ కి 91542 98796 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిటీఎమ్ మధుసూదన్, ఏ టి ఎమ్ వెంకట నారాయణ, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ జగన్ పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానం లో అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ

**చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారం రోజున ( ఏ రోజుముందుగా వస్తే ఆ రోజు) శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం. ఈ సంవత్సరం ఏప్రిల్ 26 న ఈ కుంభోత్సవం నిర్వహించబడుతుంది.**



**శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)** అమ్మవారికి సాత్త్వికబలి నిర్వహించేందుకు( కొబ్బరికాయలు, గుమ్మడికాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం) ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితి. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం. కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది. ఇందులో భాగంగా కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి. మంగళవారం అనగా అమ్మవారికి ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు,కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది. తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.

# జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనం

## - హామీల అమల్లో 85 శాతం ఫెయిల్

## - తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్



**నెల్లూరు బ్యూరో,(ప్రశ్న న్యూస్)** అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో జగన్ ప్రభుత్వం 85 శాతం విఫలమైందని ఎన్నికల సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి 100%హామీలు ఇచ్చారు అని అధికారంలోకి వచ్చాక కేవలం 15% మాత్రమే నెరవేర్చారు. అంటే.. 15 శాతం అమలు చేసి 85 శాతం ఫెయిల్ అయ్యారు. కానీ 99.5 శాతం హామీలు అమలు చేశానంటూ ప్రతి సభలోనూ సీఎం జగన్ అబద్దాలు చెబుతున్నారు' అంటూ మాజీ ఎమ్మెల్యే గూడూరు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ విమర్శించారు. మంగళవారం గూడూరు పట్టణంలోని తేదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం అమలు చేసిన 120 సంక్షేమ పథకాలను జగన్‌రెడ్డి రద్దు చేశారన్నారు. పరిశ్రమలను పొరుగు రాష్ట్రాలకు తరిమేశారన్నారు. రాజధానిని విధ్వంసం చేశారని విమర్శించారు. పోలవరాన్ని రివర్స్ చేయడం ద్వారా నదుల అనుసంధానానికి గండికొట్టి రాష్ట్రాన్ని కరువురక్కసికి బలిపెట్టారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సబ్‌ప్లాన్ నిధులు రూ. 1.14 లక్షల కోట్లు దారిమళ్లించి సామాజిక న్యాయం గొంతు కోశారని ధ్వజమెత్తారు. 2.30 లక్షల ఉద్యోగాల భర్తీపై మాట తప్పారన్నారు. అంగన్వాడీలకు తెలంగాణకన్నా అదనంగా రూ. 1000 పెంచతానన్న హామీపై జగన్ మడమతిప్పారన్నారు. మద్యనిషేధం చేసి ఓటు అడుగుతానన్న హామీకి విరుద్ధంగా.. మద్యంపై ఆదాయాన్ని 15 ఏళ్లపాటు బ్యాంకులకు తాకట్టు పెట్టి అప్పు తెచ్చుకున్నారని గుర్తుచేశారు. విద్యుత్ ఛార్జీలు పెంచనన్న హామీకి గండికొట్టి రూ. 64 వేల కోట్ల భారాన్ని రాష్ట్రప్రజలపై మోపారన్నారు. సీపీఎస్ రద్దు, రైతు రుణమాఫీ, మద్యనిషేధం, అమరావతి అభివృద్ధి, ఇసుక అక్రమ తరలింపు అడ్డుకట్ట వంటి అనేక హామీలపై జగన్ మాట తప్పారన్నారు. అయినా, తాను 99.5 శాతం హామీలు అమలు చేశానంటూ అబద్దాలు చెప్పడం ఆయనకే చెల్లునన్నారు. 'చంద్రబాబు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేదలను సొంత కాళ్లపై నిలబెట్టేలా చేశాయి. జగన్ సంక్షేమ పథకాలు పేదలను నిరుపేదలుగా చేసి ఓటు యంత్రాలుగా మార్చి ఆయనపై ఆధారపడే బిచ్చగాళ్లుగా చేశాయి. టీడీపీ ప్రభుత్వం రూ. 3లక్షల రాయితీతో ఒక ఎస్సీ డ్రయివర్‌కు ఇన్నోవా కారు ఇచ్చి.. సొంతకాళ్లపై నిలబెట్టంది. జగన్ ఏమో అమ్మఒడికి రూ. 13 వేలు ఇచ్చి నాన్న బుడ్డీలో రూ. 50 వేలు కొటేస్తున్నారు' అంటూ పాశిం సునీల్ కుమార్ విమర్శించారు. నవరత్నాలు మరియు మేనిఫెస్టో కలిపి 199 హామీలు ఇచ్చారు. ఇందులో 17 మాత్రమే అమలు చేశారు పాదయాత్రలో రాష్ట్రస్థాయి హామీలు 51 ఇచ్చారు ఇందులో 1 మాత్రమే అమలు చేశారు అని అన్నారు. పాదయాత్రలో జిల్లా మరియు నియోజకవర్గాలలో 480 హామీలు ఇచ్చారు ఇందులో అమలు చేసినవి మూడు మాత్రమేనని ఆయన అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అమలు చేసిన 120 సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. పరిశ్రమల్ని పొరుగు రాష్ట్రాలకు తరిమి రాజధానిని విధ్వంసం చేశారు అని ప్రశ్నించారు. బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు 1.14 లక్షల కోట్లు దారి మళ్లించి సామాజిక న్యాయం గొంతు కోశారు అని ఆయన అన్నారు. 2.30 లక్షల ఉద్యోగాల భర్తీపై మాట తప్పారన్నారు. అంగన్వాడీలకు తెలంగాణ కన్నా 1000 రూపాయలు అదనంగా పెంచుతామన్న హామీపై మడమ తిప్పారు అని ఆయన అన్నారు. మద్యం నిషేధం చేసి ఓటు అడుగుతాను అన్న హామీకి విరుద్ధంగా మద్యం ఆదాయం 15 ఏళ్లు బ్యాంకులకు తాకట్టు పెట్టారు అని ఆయన అన్నారు. విద్యుత్ చార్జీలు పెంచనన్న హామీకి విరుద్ధంగా 64 వేల కోట్ల విద్యుత్ బారాలు మోపారు. సిపిఎస్ రద్దు, రైతు రుణమాఫీ, మద్య నిషేధం, అమరావతి అభివృద్ధి, ఇసుక అక్రమ తరలింపు నివారణ లాంటి అనేక హామీలపై మాట తప్పి మడమ తిప్పారు. అయినా 99.5% హామీలు అమలు చేశానని బూటకపు మాటలు చెప్తుంది ఈ ప్రభుత్వం అన్నారు.

# సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధి నెలవల విజయశ్రీ తోనే సాధ్యం

## మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు

## నెలవల విజయశ్రీ కుఅండగా నిలవండి

## సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధికి అవకాశమివ్వండి





**ఓజిలి (ప్రశ్న న్యూస్)** సూళ్లూరుపేట నియోజకవర్గం , ఓజిలి మండలం అభివృద్ధి నెలవల విజయశ్రీ తోనే సాధ్యం అని తెదేపా మండల అధ్యక్షులు గుజ్జుల పూడి విజయ్ కుమార్ నాయుడు అన్నారు.సీఎం జగన్‌రెడ్డి నియం తృత్వాన్ని భరించలేక వైసీపీ నాయకులు ఆ పార్టీని వీడు తున్నారని, త్వరలోనే వైసీపీ ఖాళీ కావడం ఖాయమని తెలి పారు. అప్పులకుప్పగా మార్చిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని రాష్ట్రప్రజలకు అర్థమైందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం ప్రతిఒక్కరిని మోసం చేసిందని ఆయన అన్నారు.రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో నారా చంద్రబాబు నాయుడు ని సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ గెలిపించి అభివృద్ధికి పాటుపడాలని ప్రజలకు పిలుపునిచ్చారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సూళ్లూరుపేట నియో జకవర్గ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ నెలవల విజయశ్రీ కు ప్రతి ఒక్కరు అండగా నిలవా లని తెలిపారు.రాను న్న ఎన్నికల్లో డాక్టర్ నెలవల విజయశ్రీ సైకిల్ గుర్తుపై ఓటువేసి సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని ఓజిలి మండలాన్ని అభివృద్ధికి మ రోసారి అవకాశం ఇవ్వాలని కోరారు.ఒక్క ఛాన్స్ పేరుతో ముఖ్యమంత్రి జగన్ మోహన్రెడ్డి రాష్ట్రం వందేళ్లువెనక్కు వెళ్లేలాచే శారని రాష్ట్రంలో మరలా అభివృద్ధి జరగాల న్నా, సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని మరింత వేగంగా ముందుకు వెళ్లాలన్న టీడీపీకి అండగా నిలవాలని ఆయన కో రారు.

## - తెలుగుదేశం పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

వైసీపీ ప్రభుత్వంలో సర్పంచ్ నుంచి ఎంపీటీసీలు, జడ్పీటీసీలు వరకు అంతా అప్పుల పాలయ్యారని.. ఆ పార్టీని నమ్ముకున్న నాయకులంతా రోడ్డు మీదకు వచ్చారని ఆయన అన్నారు.రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులను చక్కదిద్ది, మళ్లీ అభివృద్ధి పథంలో నడిపించాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని, టీడీపీ అధికారంలోకి రావడం చారిత్రక అవసరమని ఆయన అన్నారు.రాష్ట్రంలో నాలుగేళ్ల వైసీపీ పాలనలో అన్ని రంగాలు భ్రష్టు పట్టి సంక్షో భంలో కూరుకుపోయాయన్నారు. వాటిని మళ్లీ సరిది ద్ది, గాడిలో పెట్టాలంటే దేశంలోనే గొప్ప విజన్ నున్న నాయకుడిగా గుర్తింపు పొందిన చంద్రబాబు తోనే సాధ్యమన్నారు.

# చెవిరెడ్డికి భయంకరమైన వ్యసనం డబ్బు..డబ్బు!!

- రూ.5వేల కోట్లు దోచి, మరో జిల్లాకు మకాం!!
- వెనుకబడిన కుప్పం అభివృద్ధి కోసం చంద్రబాబు కుప్పం వెళ్లారు!!
- 2019 ఎన్నికల అఫిడవిట్ లో చూపినా ఆస్తులకు ఇప్పటి ఆస్తులకు పొంతన ఉందా?
- కుమారులు, కుటుంబ సభ్యులకు ఇన్ని కంపెనీలు ఎలా వచ్చాయి?
- ఎమ్మెల్యే అవినీతి బాగోతం బయటపెట్టిన పులివర్తి నాని

**చంద్రగిరి** గంజాయి, డ్రగ్స్ ఇతర వ్యసనాలకంటే అత్యంత ప్రమాదకరమైన వ్యసనాలు డబ్బు,భూమి అని, అలాంటి డబ్బు, భూమి వ్యసనాలు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఉందని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆరోపించారు. చంద్రగిరి నియోజకవర్గం, పైడిపల్లిలో తేదేపా అభ్యర్థి పులివర్తి నాని మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత ప్రమాదకరమైన వ్యసనం డబ్బు అని అలాంటి వ్యసనంతో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఒంగోలుకు మకాం మార్చారన్నారు. ఒంగోలులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నాకు ఎలాంటి వ్యాపారాలు, వ్యసనాలు లేవని, నిబద్ధతతో రాజకీయాలు చేస్తున్నాని మీడియాతో చెప్పడం, చంద్రబాబు కుప్పంకు వెళ్లారని విమర్శించడం హాస్యాస్పదం అన్నారు. 1989లో వెనుకబడిన కుప్పం అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు అక్కడి వెళ్లి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. చంద్రగిరి ప్రకృతి సంపదైన ఎర్రచందనం, ఇసుక, మట్టి తో పాటు మఠం, ప్రభుత్వ భూములు కబ్జాలతో రూ. 5వేల కోట్లు దోచేశారని అన్నారు. ఇక్కడ దోచుకోవడానికి ఏం లేకపోవడంతో ఒంగోలుకు మకాం మార్చారని విమర్శించారు. 2019 ఎన్నికల అఫిడవిట్ లో చూపిన ఆస్తులకు ఇప్పటి ఆస్తులకు పొంతన ఉందా అని ప్రశ్నించారు. చెవిరెడ్డి ముర్రెడ్డి రోసమ్మన్నాళ్లు ప్రైవేట్ లిమిటెడ్ , మైక్రోఫ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, క్యాంప్ మాన్ పవర్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, సీఎంఆర్ అగ్రిక్రాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ , సీఎంఆర్ కన్స్ట్రక్షన్స్ కంపెనీలు నీ కుమారులు, నీ కుటుంబ సభ్యులవి కావా అని ప్రశ్నించారు. నాయుడుపేట, గూడూరు, సత్యవేడు, చంద్రగిరి, రేణిగుంట విమానాశ్రయం, మంగళంలో 100 ల ఎకరాలు భూములు, తాడేపల్లి, తిరుపతి, తుమ్మలగుంట, హైదరాబాద్ లో విల్లాస్, పెద్ద భారీ భవనాలు ఎలా వచ్చాయని నిలదీశారు. తుడా నిధులు దుర్వినియోగం పై ఆర్టిఐ యాక్ట్ కట్టినా సమాచారం ఇవ్వకపోవడంతోనే మీ అవినీతి బాగోతం అర్థమైందన్నారు. తుడా లో జరిగిన భారీ కుంభకోణం పై ప్రత్యేక టీం లో విచారణ చేపడుతామన్నారు. ఆయన కంపెనీలకు సంబంధించిన డాక్యుమెంట్లు అన్ని మీడియా ఎదుట ఉంచి సమాచారం చెప్పాలని డిమాండ్ చేశారు.

# తండ్రి కోసం తనయ ప్రచారం

**రాజమండ్రి** తండ్రి గెలుపు కోసం తనయ విస్తృత ప్రచారం చేపడుతోంది. రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం లో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్య చౌదరి తరఫున ఆయన కుమార్తె కంఠమనేని శిరీష విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను ఓటర్లకు వివరించి గోరంట్ల గెలుపుకు సహకరించాలని ఓటర్ల అభ్యర్థిస్తున్నారు. రాజమహేంద్రవరం రూరల్ లోని బొగ్గులు దిబ ఏరియాలో ఆమె ప్రచారం చేపట్టారు.

# హంతక డాక్టర్ అరెస్టు

**ఏలూరు** ఏలూరులో ఘరానా మోసం గుట్టు రట్టు అయింది డాక్టర్ ముసుగులో స్నేహితులుగా నమ్మించి మత్తు ఇంజక్షన్ ఇచ్చి ప్రాణాలు తీస్తున్న డాక్టర్ను అరెస్టు చేశారు. ఫిలిప్పీయన్స్ లో ఎంబిబిఎస్ కోర్స్ చేస్తున్నప్పటినుంచి ఆన్లైన్ బెట్టింగ్స్ , వ్యసనాలకు బానిసగా మారిన కొవ్వూరు భాను సుందర్ అనే వ్యక్తి తీసుకున్న అప్పులు ఎగగొట్టాడనికి అప్పు ఇచ్చిన వారికీ మార్ఫిన్ అనే మత్తు ఇంజక్షన్ ద్వారా ఇచ్చి వ్యక్తులను హాస్పిటల్ పాలు చేస్తున్నాడు. భాను సుందర్ ని 1టౌన్ సీఐ రాజశేఖర్ అరెస్ట్ చేసారు. స్థానిక ఏలూరు లోని శ్రీ వేణుగోపాల స్వామి గుడి దగర్లో టుబాకో గోడౌన్ దగ్గర నివాసం ఉంటున్న హిమతేజ వద్ద తీసుకున్న అప్పు ఎగగొట్టాడానికి మార్ఫిన్ అనే మత్తు ఇంజక్షన్ చెయ్యటం వల్ల అనారోగ్య పాలయ్యాడు చోదిమెళ్ళకి చెందిన మల్లేశ్వరరావు అనే వ్యక్తికి కూడా ఇలాగే ఇంజక్షన్ చెయ్యడం వలన కోలుకోలేక అనారోగ్యంతో మల్లేశ్వరావు చనిపోవడం జరిగింది. దీనిపై కేసు నమోదు చేసిన 1టౌన్ సీఐ రాజశేఖర్, మినీ బైపాస్ లోని పడమర లాకుల వద్ద నిందితుడుని పట్టుకుని రిమాండ్ కి తరలించారు...

# ఛత్తీస్గఢ్లో భారీ ఎన్కౌంటర్

- నలుగురు మావోయిస్టులు మృతి

**బీజాపూర్** ఛత్తీస్గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్ కౌంటర్ చోటు చేసుకుంది. మంగళవారం ఉదయం పొర్చెలి అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్ట్ లకు మధ్య ఎదురు కాల్పు లు జరిగాయి.ఈ కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతిచెం దారు. పలువురికి గాయాలు అయినట్లు సమాచారం.ఇంకా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.అయితే,అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా బలగాలకు, మావో యిస్టులు తారస పడ్డట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో భద్రతా బలగాలకు, మావో యిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు.మరణించిన మావోయిస్టు మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఘటనా స్థలం వద్ద మందు పాతరలు,ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు.

# రంజిత్ రెడ్డిని గెలిపించాలి

**వికారాబాద్** వికారాబాద్ పట్టణంలోని చిగుళ్లపల్లి గ్రౌండ్ లో నవాబ్ మహబూబ్ ఆలం ఖాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి,ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్లిం సోదరులు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతు.. రంజాన్ పవిత్ర మాసంలో ఉపవాసలు ఉన్న ప్రతి ముస్లిం సోదరున్ని ఆ భగవంతుడు క్షేమంగా చూడాలని.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# వ్యభిచార ముఠా గుట్టు రట్టు

**సికింద్రాబాద్** బేగంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యభిచార ముఠా గుట్టు రట్టయింది.ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి..గతంలో హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి దగ్గర వ్యక్తిగత సహాయకుడిగా పని చేసిన తోట రాజేష్ అనే వ్యక్తి ఈ వ్యభిచార ముఠా తో పోలీసులకు పట్టుబడ్డాడు.బేగంపేట్ హెచ్ ఎస్ సి అపార్ట్మెంట్ లో ఓ ఫ్లాట్ లో వ్యభిచారం నిర్వహిస్తున్నారున్న సమాచారంతో ఉత్తర మండల టాస్క్ ఫోర్స్ పోలీసులు వాళ్ళని పట్టుకున్నట్లు తెలిపారు.

దనికొండ మార్తా అనే వ్యక్తి నిర్వాహకుడిగా వ్యభిచార ముఠా నడుస్తుందని 5 మందితో నిర్వాహకులు, 2 విటులను ఒక అమ్మాయిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేసి బేగంపేట్ పోలీసులకు అప్పగించారు..అందులో విటుడిగా గతంలో మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి దగ్గర పని చేసిన తోట రాజేష్ ఉన్నట్లు పోలీసులు తెలిపారు..

# శాస్త్రోక్తంగా కోయిల్ అళ్వార్ తిరుమంజనం

**తిరుమల** తిరుమల శ్రీవారి ఆలయంలో కోయిల్ అళ్వార్ తిరుమంజనం కార్యక్రమాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించింది.. రానున్న 9వ తేది తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండుగను పురస్కరించుకొని ప్రతి యేట నిర్వహించిన విధంగా నేడు కూడా ఆలయాన్ని సిబ్బంది శుద్ధి చేసారు...ముందుగామూలవిరాట్టు ఉన్న గర్భగుడి మొదలుకొని ఆలయం మొత్తాన్ని నీటితో అర్చకులు శుద్ధి చేసారు..

.అనంతరం పూజా సామగ్రి, ప్రసాదాలను తయారీచేసే పాత్రలను,వంటశాల, హుండి కానుకలు లెక్కించే పరకామణిని శుద్ధి చేసారు...అనంతరం ఆలయ గోడలు, ప్రాకారాలకు పరిమళాలు వెదజల్లే సుగంధ ద్రవ్యాలను లేపనం చేసి, తరువాత నీటితో శుద్ధి చేసారు...అనంతరం మూలమూర్తికి చుట్టిన ధవళ వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజా కైంకర్యాలను అర్చకులు నిర్వహించినాంతరం సామాన్యభక్తులను టీటీడీ శ్రీవారి దర్శనానికి అనుమతించింది. ఈ సందర్భంగా వారాపుసేవగా స్వామివారికి ఇవాళ జరగాల్సిన అష్టాదళపాదపద్మారాధన సేవను, విఐపీ బ్రేక్ దర్శనాన్ని టీటీడీ రద్దు చేసింది.

## పార్లమెంట్ ఎన్నికల్లో

# బీజేపీకి బుద్ధిచెప్పాలి

- యువత, విద్యార్థులను విస్మరించిందని విమర్శ
- డ్రగ్స్, గంజాయి భూతాన్ని విద్యార్థులు తరిమికొట్టాలి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి




**జగిత్యాల** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా విద్యార్థి, యువతను విస్మరించిందని పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి బుద్ధి చెప్పాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి యువతకు పిలుపు నిచ్చారు. ఎన్నికల హామీ సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేదని, విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా నూతన జాతీయ విద్యా విధానం తెచ్చారని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించడమే లక్ష్యంగా విద్యార్థి, యువత సిద్ధం కావాలని, డ్రగ్స్, గంజాయి విద్యార్థుల, యువకుల జీవితాలను చిన్నభిన్నం చేస్తున్నాయని, డ్రగ్స్,గంజాయి భూతాన్ని తరిమికొట్టాలని మణికంఠ రెడ్డి అన్నారు..మంగళవారం కోరుట్ల పట్టణంలో ఏఐఎస్ఎఫ్ జగిత్యాల జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షుడు సమీర్ అధ్యక్షతన జరిగింది .ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మర్చాయని, ప్రస్తుత విద్యాసంవత్సరం పూర్తి కాకముందే వచ్చే విద్యా సంవత్సరం సంబంధించి అడ్మిషన్లు, ప్రచారం నిర్వహిస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అధికారుల అండదండలతోనే ప్రైవేట్ విద్యాసంస్థలు అడ్మిషన్లు ప్రచారం చేస్తూ వేలాది రూపాయల అడ్మిషన్ ఫీజులు, లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నాయని మండిపడ్డారు.

అధికారులు ముందస్తు అడ్మిషన్ల ప్రచారాల హోర్డింగ్స్ నీ తొలగించాలని , జగిత్యాల జిల్లాలో డ్రగ్స్, గంజాయి ఇష్టానుసారంగా అంగట్లో సరుకులాగా దొరుకుతున్నాయని, పిల్లలు తినే కిరాణా , బేకరీ ఆహార వస్తువులలో డ్రగ్స్ గంజాయిని కలుపుతూ వాటికి విద్యార్థులు మత్తుకు బానిస అయ్యేలా చేస్తూ డ్రగ్స్, గంజాయి మాఫియా విద్యార్థి యువత జీవితాలను చిన్నభిన్నం చేస్తున్నారని మణికంఠ రెడ్డిఆవేదన వ్యక్తం చేశారు.డ్రగ్స్, గంజాయి సరఫరా చేసే వారి పై పిడి యాక్ట్ లు పెట్టాలని, ప్రభుత్వం డ్రగ్స్, గంజాయి సరఫరా పై నిఘా ఏర్పాటు చేసి ఆ భూతాన్ని తరమాలని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ విద్యార్థి,యువత బిజెపి ని ఓడించడానికి సన్నద్ధం కావాలన్నారు. తెలంగాణ విభజన హామీలు అమలు చేయకుండా తెలంగాణ కి కేటాయించాల్సిన విద్యాసంస్థలను కేటాయించకుండా, మోడీ పదేళ్ల అధికారంలో తెలంగాణపై కక్షపూరితంగా వ్యవహరించారని ఆరోపించారు.

మోడీ ఎన్నికల హామీ అయిన సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేదు కానీ యువతను ఓట్ల కోసం రెచ్చగొట్టి రాజకీయపబ్బం గడిపారని, మోడీ ప్రభుత్వం విద్యా కాషాయికరణ, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ చేస్తూ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు., నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయకపోతే విద్యావ్యవస్థ ప్రమాదంలో పడే అవకాశం ఉందని, తెలంగాణ బిజెపి ఎంపీలు ఒక్కనాడు కూడా తెలంగాణ విద్యార్థి,యువత హక్కుల కోసం పార్లమెంట్లో గొంతు ఎత్తలేదని, నిజామాబాద్ ఎంపీగా ఉన్న ధర్మపురి అరవింద్ కేంద్రం నుండి విద్యార్థి, యువకుల తీసుకు వచ్చింది ఏమీ లేదని కానీ గల్లిల్లో మతాల పేరిట మాట్లాడి రెచ్చగొట్టి రాజకీయం చేయడం తగదన్నారు. విద్యార్థి ,యువకులను వాడుకొని గెలిచి మళ్ళీ ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి వస్తే రెండు కోట్ల ఉద్యోగాలు, తెలంగాణ విభజన హామీలపై పార్లమెంట్ లో ఎందుకు మాట్లాడలేదని నిలదీయాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి హటావో- దేశ్ కి బచావో అనే నినాదంతో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి విద్యార్థి లోకం సన్నద్ధం కావాలని మణికంఠ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి అక్రమ్, జిల్లా ఆఫీస్ బేరర్స్ శివ సాయి రెడ్డి, రాహుల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రామ్ రెడ్డిని గెలిపించాలి

**గజ్వేల్** మెదక్ పార్లమెంట్ పరిధిలోని గజ్వేల్ నియోజకవర్గంలో ఎన్నికల సందర్భంగా నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు పాల్గొన్నారు.మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ ? గజ్వేల్ కార్యకర్తల గురించి ఎంత చెప్పినా తక్కువే. 3 సార్లు ఈ గడ్డ నుండి కేసీఆర్ ని గెలిపించిన ఈ కార్యకర్తల రుణం తీర్చుకోలేనిది. సమస్యలపైన, పరిపాలన మీద పట్టు ఉన్న వ్యక్తి వెంకట్రామిరెడ్డి ని గెలిపించాలి. దుబ్బాకలో పనికి రాని రఘునందన్ ఇప్పుడు మెదక్ పార్లమెంట్కు పనికి వస్తాడా?! 100 కోట్ల రూపాయలతో ట్రస్టు ఏర్పాటు చేసి మన పిల్లల భవిష్యత్తు కోసం ఖర్చు చేసేందుకు ముందుకు వచ్చిన మంచి మనసున్న మనిషి మన వెంకట్రామిరెడ్డి. ఎంతో మంది అనాథ బిడ్డల్ని అక్కున చేర్చుకున్న గొప్ప వ్యక్తి. కలెక్టర్గా తన పాలన మార్కుతో ఎన్నో అవార్డుల్ని ఈ గడ్డకు తెచ్చిన వ్యక్తి వెంకట్రామిరెడ్డి. గజ్వేల్ గడ్డ మీద ఈర్ష్య పెట్టుకున్న ఈ కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఓటు ఎందుకు వేయాలి?! గజ్వేల్ నియోజకవర్గ బిడ్డల నోట్లో మట్టి కొట్టిన ఈ కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు ఉందా? రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదు. 100 రోజుల కాంగ్రెస్ పార్టీ బాండ్ పేపర్ పాలనలో ఉద్దరించుడు మాట దేవుడెరుగు కానీ, అన్నీ ఉద్దెర మాటలే చెప్తున్నారు. 2 లక్షల రుణమాఫీ అయితే కాంగ్రెస్కు ఓటెయ్యండి. కాకపోతే కారుకు ఎయ్యిర్రి. యాసంగి వడ్లకు, మక్కలకు 500 బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతదని మనం ప్రతీ ఊర్ల పంచాయితీ పెట్టాలని అన్నారు. మన అక్కలకు, చెల్లెలకు ప్రతి నెల రూ. 2,500లు డిసెంబర్ నెల నుండి ఇస్తా అన్న మొట్ట మొదటి హామీని అమలు చేయకుండా మహా మోసం చేసిన పార్టీ ఈ కాంగ్రెస్ పార్టీ. రూ. 200 ఉన్న పెన్షన్ను 2000 చేసిన ఘనత మన కేసీఆర్ది అయితే, రూ. 4000 ఇస్తామని బాండ్ పేపర్ రాసిచ్చి ఇంత వరకూ పెన్షన్ ఇయ్యని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. తులం బంగారం, నిరుద్యోగ భృతి ఇస్తామని కల్లబొల్లి మాయ మాటలు, పచ్చి అబద్ధాలు చెప్పి ఓట్లు వేయించుకున్నది కాంగ్రెస్ పార్టీ. పేగులు మెడలో వేసుకోవడం కాదు రేవంత్ రెడ్డి.. పేదలకు హామీ ఇవ్వు. మానవ బాంబు అవడం కాదు మనిషివి అయితే పంట నష్టపోయిన రైతులను, ఆటో డ్రైవర్ సోదరులను ఓదార్చు. పార్టీ గేట్లు కాదు ప్రాజెక్టుల గేట్లు తెరువు. మల్లన్న సాగర్ గేట్లు తెరిచి మా కూడవెల్లి వాగుకు నీళ్ళు ఇస్తే మా గజ్వేల్, దుబ్బాక రైతులు పంటలు పండించుకుంటరని అన్నారు.

మన ప్రభుత్వంలో 15 రోజులకు ఒకసారి కో-ఆపరేటివ్ డైరీ ఫామ్ రైతులకు బిల్లులు వస్తుండే. కానీ, నేడు 3 నెలలు దాటిపోయినా బిల్లులు లేవు. కార్యకర్తలు ధైర్యంగా ఉండండి, భవిష్యత్ మనదే. మీరే మాకు దేవుళ్లు. మీ కాళ్లు కడిగి నీళ్లు చల్లుకున్నా తక్కువే. ? పదేళ్ల బీజేపీ పాలనలో రాష్ట్రానికి చేసింది శూన్యం. బీజేపీ చెప్పింది వింటే జోడీ.. లేకపోతే ఈడీ. 2 కోట్ల ఉద్యోగాల హామీ పేరుతో దేశంలోని నిరుద్యోగులను మోసం చేసిన పార్టీ బీజేపీ పార్టీ. పదేళ్లలో పెట్రోల్, డీజిల్, సిలిండర్ రెండింతలు చేసి ఎన్నికల ముందు రెండు రూపాయలు తగ్గించింది. కానీ, ఈ పదేళ్లు తెలంగాణ రైతుల కోసం అహర్నిశలు పాటుపడి కాళేశ్వరం కట్టి రైతులకు నీళ్లు అందించిన మహనీయుడు మన కేసీఆర్. ఈ 100 రోజుల పాలనను రేపు ఎన్నికల రెఫరెండంగా చూపించి మనల్ని మోసం చేసే అవకాశం ఉంది. కాంగ్రెస్కు ఓటు వేస్తే మోసపోతాం. 2 లక్షల రూపాయల రుణమాఫీ, 4,000 పెన్షన్, తులం బంగారం ఇవ్వకపో యినా ప్రజలు అంగీకరించారు అంటారు. కాబట్టి, కాంగ్రెస్ పార్టీని ఓడగొట్టాలి. దీనిపైన ప్రతి గ్రామంలో చర్చ జరగాలి. గజ్వేల్ అభివృద్ధిని చూసి ఓర్వలేని కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు బుద్ధి చెప్పాలి. మన మెదక్ పార్లమెంట్ అభ్యర్థి అయిన వెంకట్రామిరెడ్డి గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

# పోలింగ్ విజవంతం చేసే బాధ్యత సెక్టర్ అధికారులదే

**పాడేరు :** సార్వత్రిక ఎన్నికలను విజయ వంతం చేసే బాధ్యత సెక్టర్ అధికారులపైనే ఉందని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత స్పష్టం చేసారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో అరకు నియోజక వర్గం సెక్టర్ అధికారులకు నియోజవర్గం స్థాయి మాస్టర్ ట్రైనీలకు పోలింగ్ ప్రక్రియ, ఈ వి ఎంలు ఏర్పాటు, సెక్టర్ అధికారుల బాధ్యతలు, విధులుపై మంగళవారం మూడవ విడత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగుకు ముందు, పోలింగ్ తరువాత నిర్వహించ వలసిన ప్రక్రియలో సెక్టర్ అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. పోలింగ్ రోజు ఈ వి ఎంల నిర్వహణ, అనంతరం ఈ వి ఎంలను స్ట్రాంగ్ రూమ్ లకు చేర వేయవలసిన బాధ్యతలుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రక్రియలో బాధ్యతా రాహిత్యం ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి లోటు పాట్లుంటే జిల్లా ఎన్నికల అధికారికి సమాచారం అందించి సరిచేయాలని చెప్పారు. పోలింగ్ నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. సెక్టర్ అధికారి పరిధిలో సుమారు 8 పోలింగ్ కేంద్రాలు ఉంటాయని ప్రతీ పోలింగ్ కేంద్రం, రూటులపై పూర్తి అవగాహన ఉండాలన్నారు.

**ఓటింగ్ యంత్రాలు పరిశీలన:** డిస్ట్రిబూషన్ కేంద్రంలో చెక్ లిస్టు ప్రకారం ఈ వి ఎం యంత్రాలు సక్రమంగా పోలింగ్ అధికారులకు అందిందినది లేనిది క్షణ్ణంగా పరిశీలించాలని చెప్పారు. కంట్రోల్ యూనిట్, వివి పాట్, బ్యాలెట్ యూనిట్లను సంబంధిత పోలింగ్ కేంద్రానికి మ్యాపింగ్ చేసిన యంత్రాలు వచ్చింది లేనిది సరిచూసుకోవాలని అన్నారు.అనంతరం ఎన్నికల సిబ్బందిని సంబంధిత నిర్దేశించిన వాహనంలో ఎక్కించి పోలింగ్ కేంద్రానికి తరలించాలని సూచించారు.

**ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్** పోలింగ్ రోజు ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్ నిర్వహించాలని స్పష్టం చేసారు. పోలింగ్ ఏజెంట్లకు ముందుగానే సమాచారం అందించాలని చెప్పారు. ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించాలని చెప్పారు. మాక్ పోలింగ్ విజయవంతమైతే పోలింగ్ విజయవంతం అవుతుందన్నారు. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించాలని పేర్కొన్నారు. ఓటరు పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించి పోలింగ్ అధికారుల నుండి పార్లమెంటుకు,అసెంబ్లీకి ఓటు హక్కు వినియోగించి బయటకు వెళ్లే విధానం పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

**పోల్ డే బాధ్యతలు:** పోలింగ్ రోజు పోలింగ్ అధికారులకు సెక్టర్ అధికారులు సహాయ కారిగా వ్యవహరించాలని అన్నారు. అవసరమైన చోట ఈ వి ఎంలు మార్చడం, ఓటర్ల సంఖ్య, జరుగుతున్న సంఘటనలు, ప్రతీ రెండు గంటలకు పోలింగ్ పర్సంటేజ్ వివరాలు, పోలింగ్ జరుగుతున్న తీరుపై జిల్లా ఎన్నికల అధికారికి సమాచారం అందించడం, పోలింగ్ అనంతరం ప్రణాకా బద్దంగా ఎన్నికల యంత్రాలను, పోలింగ్ పార్టీలు తిరిగి వచ్చేలా చూసుకోవాలన్నారు.ఓటింగ్ పర్వం దేశానికే గర్వం సార్వత్రిక ఎన్నికలో ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ఓటింగ్ శాతం పెంచాలని అన్నారు. ఓటింగ్ పర్వం దేశానికే గర్వం అని ముందుగా జిల్లా కలెక్టర్ చెప్పి అనంతరం అధికారులతో చెప్పించారు. ఈ కార్యక్రమంలో పాడేరు అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ భావనా వశిష్, అరకు నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్, డి ఆర్ ఓ, పద్మావతి, ఎస్ సిలు వివి ఎస్. శర్మ, పి.అంబేద్కర్, అరకు నియోజక వర్గం సెక్టర్ అధికారులు, ఏ ఎల్ ఎం టీలు తదితరులు పాల్గొన్నారు.

# సమయం లేదు సమైక్యంగా పనిచేద్దాం



**తాడేపల్లిగూడెం** అసెంబ్లీ ఎన్నికలకు సమయం ఎంతో లేదని బిజెపి, జనసేన, టిడిపి నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి ప్రజలకు దగ్గర ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. తాడేపల్లిగూడెం పట్టణంలోని గురుజి సూరిబాబు నివాసం వద్ద మూడు పార్టీల ముఖ్య నాయకుల ఎన్నికల సమయత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి మాట్లాడుతూ పట్టణంలో మూడు పార్టీల పట్టణ అధ్యక్షులు సమిష్టిగా ఓటర్ల జాబితాను సమీక్షించి వారి దగ్గరకు కూటమి ఎజెండాలు తీసుకెళ్తామని సూచించారు. అదేవిధంగా గ్రామాలు వార్డుల వారీగా నాయకులు కార్యకర్తలు సమిష్టి బాధ్యత తీసుకొని పనిచేయాలని కోరారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి మాట్లాడుతూ పట్టణం, గ్రామాల్లో ఓటర్ల జాబితా అస్తవ్యస్తంగా ఉందని వార్డుల వారీగా మనమే బాధ్యతగా ఓటర్ల దగ్గరకు వెళ్లి ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే ఏం చేస్తుందో వివరించాలని సూచించారు. అదేవిధంగా వైసీపీ అరాచకాలకు పాల్పడ ఎన్నికల కమిషన్ పింఛన్ల పంపిణీలో కొన్ని మార్పులు చేస్తే అది ప్రతిపక్ష పార్టీలకు అంటగట్టే ప్రయత్నం వైసిపి నాయకులు చేస్తున్నారని వాటిని సమర్థవంతంగా తిప్పి కొట్టాలని కోరారు. బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త నాయకుడు ఎన్నికలు జరిగే వరకు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని కేంద్రంలో నరేంద్ర మోడీ, చంద్రబాబు నాయకత్వంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం ఖాయమని ప్రజలకు మనం చేసే పనులను ప్రతి ఇంటింటికి వెళ్లి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## కొట్టు సమక్షంలో వైఎస్ఆర్సిపిలో

# చేరిన ఆటో డ్రైవర్లు



**తాడేపల్లిగూడెం** పలువురు ఆటో డ్రైవర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఆటో యూనియన్ ఆత్మీయ సమావేశంలో పలువురు సభ్యులు వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొట్టు సత్యనారాయణ పార్టీ కండువాలు వేసి వీరిని పార్టీలోకి ఆహ్వానించారు. యూనియన్ పూర్వాధ్యక్షులు తలపాగుల బాబురావు ఆధ్వర్యంలో సుమారు 50 మందికి పైగా ఆటో డ్రైవర్లు కొట్టు సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి తామంతా సమిష్టిగా కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యేగా కొట్టు సత్యనారాయణ ను తాము కోరుకుంటున్నామన్నారు. జగనన్న సంక్షేమ పథకాలు, కోటన్న అభివృద్ధి, శాంతి భద్రతలకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు వారు తెలియజేశారు. పార్టీలో చేరిన వారిలో బి.రాము, రాఖీ భాయ్, అయ్యప్ప, మంగళరాజు, గెద్దాడి కృష్ణ, గూడూరి మధుసూదన్ రావు, వై రాజు తదితరులు ఉన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో భారీ ఎన్‌కౌంటర్

ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఇందులో భారీగా నక్సల్స్ మృతి చెందారు. ఇప్పుడు అదే కోవలో ఛత్తీస్‌గఢ్‌లో కూడా ఎన్‌కౌంటర్ జరిగింది. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 8 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఘటనా స్థలంలో మావోయిస్టుల నుంచి ఇన్సాస్, ఎల్ఎంజీ, ఏకే-47 వంటి అధునాత ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఉదయం ఆరు గంటల నుంచి బీజాపూర్ జిల్లాలో ఈ ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో ఈ మధ్య కాలంలో జరిగిన అతి పెద్ద ఎన్‌కౌంటర్ ఇదే. ఇందులో 8 మంది చనిపోవడమే కాకుండా పలువురు గాయపడ్డారు. ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టు మృతదేహాల బీజాపూర్ ప్రధాన కార్యాలయానికి తీసుకొచ్చారు. వీళ్లంతా మావోయిస్టు సంస్థకు చెందిన పీఎల్జీఏ సభ్యులుగా గుర్తించారు. వీళ్లంతా హై క్యాడర్‌కు చెందిన సభ్యులుగా చెబుతున్నారు. వీళ్లపై మావోయిస్టుల్లో కొందరికి లక్షల రూపాయల రివార్డు కూడా ప్రకటించారు.బస్తర్ ఐజీ నుంచి అందిన సమాచారం ప్రకారం ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ లోక్‌సభ స్థానానికి ఏప్రిల్ 19న తొలిదశలో పోలింగ్ జరగనుంది. అందుకే నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలపై భద్రతా సిబ్బంది ఫోకస్ పెరిగింది. కూంబింగ్‌లు పెరిగాయి. అన్ని ప్రాంతాల్లో సైనికులు మోహరించారు. ఈ క్రమంలోనే నక్సల్స్ కాల్పులకు దిగుతున్నారని పోలీసులు చెబుతున్నారు. వారం రోజుల క్రితం కూడా బీజాపూర్ జిల్లాలో కాల్పులకు తెగబడ్డారు. ప్రతిగా జరిగిన కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఇవాళ కూడా తనిఖీలు చేస్తున్న సైనికులపై గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కొర్చోలి, లేంద్ర అడవుల్లో మావోయిస్టులు కాల్పులు జరిపారు. సైనికులు కూడా ప్రతిగానే కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు హతమైనట్టు పోలీసులు వెల్లడించారు. కాల్పులు ఆగిపోయిన తర్వాత ఆ ప్రాంతంలో పరిశీలిస్తే అత్యాధునికమైన ఆయుధాలు కనిపించాయి. వాటితోపాటు నిత్యావసరాలు, ఇతర పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల టైంలో భారీ కుట్రకు మావోయిస్టులు ప్లాన్ చేస్తున్నారని అందుకే పదే పదే వారి స్థావరాలను మారుస్తూ రెక్కీలు నిర్వహిస్తున్నారని అన్నారు. పక్కా సమాచారంతోనే తాము ఆ ప్రాంతంలో తనిఖీలు చేపట్టామంటున్నారు పోలీసులు.

# బీజేపీని ఒక్క మాట అనలేకపోతున్న కేసీఆర్

సమస్యలు అజెండాగా మార్చుకుని లోక్ సభ ఎన్నికల కోసం బయటకు వచ్చారు. గతంలో ఎన్నడూ లేనంత క్లిష్టమైన రాజకీయ సవాళ్లను కేసీఆర్ ఎదుర్కొంటున్నారు. కానీ ఆయనకు ఎన్నో పరిమితులు ఉన్నాయి. వాటి మధ్యే ఆయన రాజకీయం చేస్తున్నారు. కవితను బీజేపీలోకి రావాలని బెదిరించారని లేకపోతే కేసులు, అరెస్టులు తప్పవని బీజేపీ బెదిరించిందని 2022 నవంబర్‌లో పార్టీ కార్యవర్గ సమావేశంలో కేసీఆర్ వ్యాఖ్యలు చేశారు. కవితపై ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఆరోపణలు వచ్చిన తర్వాత కేసీఆర్ బహిరంగంగా స్పందించింది చాలా తక్కువ. అయితే అప్పట్లో కార్యవర్గ సమావేశంలో మాత్రం కవిత అంశాన్ని ప్రస్తావించారు. ఈడీ దాడులు చేసిన తర్వాత కవితను బీజేపీలోకి రావాలని ఒత్తిడి చేసినట్లుగా కేసీఆర్ చెప్పారు. బీజేపీతో ఇక యుద్ధమే ఉంటుందని అప్పట్లో స్పష్టం చేశారు. కవితపైనే కాదు పార్టీ నేతలపైనా దర్యాప్తు సంస్థలు విరుచుకుపడతాయని అయినా ఆందోళన చెందవద్దని చెప్పారు. దాదాపుగా ఏడాదిన్నర తర్వాత చూస్తే కేసీఆర్ బీజేపీతో యుద్ధం కాదు కదా కవితను అరెస్టు చేసినా మౌనాన్నే ఆశ్రయిస్తున్నారు. బీజేపీని ఒక్క మాట అనడం లేదు. కవితను అరెస్టు చేసిన రోజున కేటీఆర్ బీజేపీ దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు కానీ కేసీఆర్ మాత్రం ఒక్క విమర్శ కూడా చేయలేదు.

### లోక్‌సభ ఎన్నికలు - అయినా జాతీయాంశాలపై స్పందన నిల్

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. ఇప్పుడు లోక్ సభ ఎన్నికలు జరుగుతున్నాయి. కేంద్రంలో బీజేపీ ఉండాలా ఇండియా కూటమి ఉండాలా అన్న అంశం ప్రాతిపదికగా ఓటింగ్ జరుగుతుంది. అంటే కేంద్రం అంశాలు హైలెట్ అవ్వాలి. అయితే కేసీఆర్ పూర్తిగా రాష్ట్రంలో ఉన్న కరువుకు కాంగ్రెస్‌ను బాధ్యురాల్ని చేసి బీఆర్ఎస్ కు ఓట్లేయించుకోవాలన్న వ్యూహం పాటిస్తున్నారు. పూర్తిగా బీజేపీ విషయంలో ఆయన వ్యూహాత్మక మౌనం పాటిస్తున్నారు. సీఏఏను అమల్లోకి తెచ్చినా బీఆర్ఎస్ స్పందించలేదు. నిజానికి సీఏఏ అంశం బీఆర్ఎస్‌కు కీలకం. ముస్లిం వర్గాల మద్దతు కూడగట్టుకోవడానికి ఈ అంశంపై బీజేపీపై తీవ్రంగా విరుచుకుపడే అవకాశం ఉండేది. కానీ కేసీఆర్ వదలుకున్నారు. బీజేపీ జోలికి వెళ్లాలని అనుకోవడం లేదు. పూర్తిగా కాంగ్రెస్ పార్టీనే టార్గెట్ చేస్తున్నారు. కేసీఆర్ తీరు పెద్దగా ఎవరికీ ఆశ్చర్యం కలిగించడం లేదు. ఎందుకంటే బీజేపీని విమర్శించడాన్ని ఆయన ఎన్నికల కంటే ముందే ఆపేశారు. రాబోయే ప్రమాదాన్ని ఆయన ముందుగానే ఊహించారు. కానీ ప్రమాదం మాత్రం ఆగలేదని తాజా పరిణామాలతో నిరూపితమవుతోంది.

### బీఆర్ఎస్ ను నిర్వీర్యం చేసే విషయంలో కాంగ్రెస్‌కు బీజేపీ సపోర్ట్ ఉందా.?

నిజానికి బీజేపీ ఇప్పుడు తెలంగాణలో బీఆర్ఎస్‌కు ముప్పుగా మారింది. ప్రతిపక్ష స్థానాన్ని కైవసం చేసుకునేందుకు శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ కన్నా ఎక్కువ సీట్లు ఎక్కువ ఓట్లు వస్తే ఆ తర్వాత జరగబోయే రాజకీయ పరిణామాలను అంచనా వేయడం కేసీఆర్ వల్ల కూడా కాదు. ఎందుకంటే బీజేపీ రాజకీయం అంతే వయోలెంట్ గా ఉంటుంది. అయితే బీజేపీతో ఏం చేస్తే చేసుకోని అన్నట్లుగా బీఆర్ఎస్ మారింది. అది ఆ పార్టీ నిస్సహాయతలా మారింది. తమ నేతలు కాంగ్రెస్ లోకి వెళ్లినా అసలు ముప్పు బీజేపీ నుంచే పొంచి ఉంది. నిజానికి కాంగ్రెస్, బీజేపీ కలిసే బీఆర్ఎస్ ను నిర్వీర్యం చేస్తున్నాయన్న అనుమానం బీఆర్ఎస్ లో ఉంది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రధాని మోదీని కలిసి వచ్చిన తర్వాత బీఆర్ఎస్ ను నిర్వీర్యం చేసే ప్లాన్ రెండు పార్టీలు కలిసి అమలు చేస్తున్నాయన్న ప్రచారం మీడియాలో జరిగింది. రేవంత్ భుజంపై తుపాకీ పెట్టి బీఆర్ఎస్ ను మోదీ కాల్చబోతున్నారని చెబుతున్నారు. మొదట్లో బీఆర్ఎస్ నేతల్ని చేర్చుకునే విషయంలో ఎలాంటి ఆసక్తి చూపని రేవంత్ రెడ్డి తర్వాత ప్రభుత్వాన్ని కూల్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపణలు చేస్తూ తన పార్టీ గేట్లెత్తారు. పూర్తి స్థాయిలో రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ను టార్గెట్ చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ బలహీనపడటం ప్రారంభమయింది. నిజానికి పార్లమెంట్ ఎన్నికల తర్వాతే చేరికలు ఉంటాయని కాంగ్రెస్ నేతలు చెబుతూ వస్తున్నారు. కానీ బీఆర్ఎస్ నేతల్ని ముందుగానే చేర్చుకోవడం ద్వారా ఆ పార్టీని బలహీనం చేసే ప్లాన్ అమలు చేస్తున్నారు. ఈ విషయం బీఆర్ఎస్‌కు అవగాహన లేకుండా ఉండదని అనుకోలేం. కానీ ఆ పార్టీ ఎలా స్పందించాలో తెలియని దిక్కుతోచని స్థితిలో ఉందని అర్థం చేసుకోవచ్చు.

### పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్‌కు అసలు సవాల్

భారతీయ జనతా పార్టీని ఎదిరిస్తే ఇప్పుడు మరిన్ని కష్టాలు వస్తాయని బీఆర్ఎస్ నాయకత్వం భావిస్తోంది. అందుకే ఆ పార్టీపై వీలైనంత మౌనం పాటిస్తోంది. ఇదే అలుసుగా బీజేపీ బీఆర్ఎస్ స్థానాన్ని కాంగ్రెస్ సాయంతో ఆక్రమిస్తున్నట్లుగా రాజకీయ పరిణామాలు నిరూపిస్తున్నాయి. ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీకి ఎదురవుతున్న సవాల్ కంటే అత్యంత ప్రమాదకరమైన సవాళ్లు పార్లమెంట్ ఎన్నికల తర్వాతే వస్తాయి. పార్లమెంటు ఎన్నికల్లో మంచి ఫలితాలు రాకపోతే పార్టీ ఉనికికి ప్రమాదం ఏర్పడుతుంది. అదే సమయంలో ట్యాపింగ్ అంశం ఎంత స్థాయికి వెళ్తుందో చెప్పడం కష్టం. అవినీతి కేసుల కన్నా ఇదే పెద్ద ముప్పుగా మారే ప్రమాదం ఉంది. కానీ ఎన్నికల్లో ప్రజాబలం ఉందని నిరూపించుకోగలిగితే బీజేపీ స్నేహానికి ప్రయత్నిస్తుందని అదే కాపాడుతుందని ఆశతో బీఆర్ఎస్ ఉన్నట్లు భావించవచ్చు.

# మొదటి రాత్రి జాగరమే

రెండు బిస్కట్లు అందించారు. ఆ తర్వాత మరోసారి మెడికల్ టెస్ట్‌లు నిర్వహించగా షుగర్ లెవల్స్ తక్కువగా ఉన్నాయని గుర్తించారు. ప్రస్తుతం ఆయన జైలులో డాక్టర్ల పర్యవేక్షణలో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. కేజ్రీవాల్‌కు బ్లడ్ షుగర్ అదుపులోకి వచ్చే వరకు ఇంటి నుంచి తెచ్చిన ఆహారాన్ని అనుమతిస్తామని జైలు అధికారులు తెలిపారు. మరోవైపు కేజ్రీవాల్ ఉంటున్న సెల్ ముందు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జైలు అధికారులు వెల్లడించారు. కేజ్రీవాల్ సెల్ బయట జైలు వార్డర్‌తోపాటు ఇద్దరు సెక్యూరిటీ సిబ్బందిని నియమించారు. ఎమర్జెన్సీ కోసం మెడికల్ సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచారు. సీసీ కెమెరాల ద్వారా కేజ్రీవాల్‌ను ఎప్పటికప్పుడు జైలు అధికారులు గమనిస్తున్నారు. ఇక కేజ్రీవాల్ చేసిన విజ్ఞప్తి మేరకు రామాయణం, భగవద్గీత, హౌ ప్రైమ్ మినిస్టర్స్ డిసైడ్ అనే పుస్తకాలను ఆయనకు అందించారు. దీంతోపాటు ఆయన మెడలో ఉన్న లాకెట్‌ను కూడా అనుమతించారు. ఇక కేజ్రీవాల్‌ను కలిసేందుకు ఆరుగురు వ్యక్తులకు అవకాశం కల్పించారు. కేజ్రీవాల్ భార్య సునీత, ఇద్దరు పిల్లలు, ఆయన పర్సనల్ సెక్రటరీ భిభావ్ కుమార్, ఆప్ జనరల్ సెక్రటరీ సందీప్ పాఠక్‌ల పేర్లను కేజ్రీవాల్ జైలు అధికారులకు ఇచ్చారు.

# మూసీలో హార్డ్ డిస్కులు లభ్యం

పొడిని పోలీసులు సేకరించారు. ఎస్ఐబీ కార్యాలయం ఆవరణలో పాక్షికంగా కాలిన డాక్యుమెంట్లు, స్పైరల్ బైండింగులు స్వాధీనం చేసుకున్నట్టు తెలుస్తోంది. మరోవైపు ఎస్ఐబీ కార్యాలయం సీసీ ఫుటేజి లాగ్ బుక్ ప్రతులు కూడా సేకరించినట్టు సమాచారం. మరోవైపు ఎస్ఐబీ కానిస్టేబుల్ కొత్త నరేష్ గౌడ్ వాంగ్మూలం నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. బీఆర్ఎసేతర అభ్యర్థుల డబ్బుల పంపిణీపై తాము నిఘా పెట్టినట్లు ఎస్ఐబీ కానిస్టేబుల్ వాంగ్మూలం ఇచ్చినట్టు సమాచారం. భుజంగరావు, తిరుపతన్న స్వయంగా నేరాన్ని అంగీకరించినట్లు రిమాండ్ నివేదికలో వెల్లడించారు. ప్రైవేట్ వ్యక్తులపై అక్రమ నిఘా పెట్టడంలో భుజంగరావు, తిరుపతన్న కుట్ర ఉన్నట్లు రిమాండ్ నివేదికలో పోలీసుల వెల్లడించారు.

# బీఆర్ఎస్ నేతల చిట్టా బయటపెడితే తట్టుకోలేరు

కాంగ్రెస్‌కి మాత్రమే ఉందన్నారు. "మోదీ ప్రభుత్వం గత పదేళ్లుగా ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేస్తుంది. సీబీఐ,ఈడి కేసుల ద్వారా ప్రతిపక్షాలను ఇబ్బంది పెడుతున్నారు. బీజేపీలో చేరగానే కేసులన్నీ వాయిదా వేస్తున్నారు. దేశంలో ముస్లిం మైనారిటీలకు రక్షణ లేదు. మణిపూర్ అల్లర్లు భారతదేశానికి మాయని మచ్చలా మిగిలాయి. 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగం మారుస్తామని అంటున్నారు. బీజేపీని ఎదుర్కొనే శక్తి కాంగ్రెస్‌కే ఉంది.

### కేసీఆర్‌పై విమర్శలు చేయను

బీఆర్ఎస్ పార్టీని వీడినప్పటికీ ఆ పార్టీ అధినేత కేసీఆర్‌పై గౌరవం ఉందన్నారు కడియం శ్రీహరి. బీజేపీ ఆగడాలను అడ్డుకోవడానికి, తన నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లో చేరాను చెప్పుకొచ్చారు. " బీఆర్ఎస్‌ను వీడటం బాధగా ఉంది. కేసీఆర్ పట్ల గౌరవం ఉంది. కేసీఆర్‌పై విమర్శలు చేయదల్చుకోలేదు. నేను పార్టీ మారగానే నాపై జిల్లా నాయకులు కూడా విమర్శల చేస్తున్నారు. వాళ్లు విమర్శించిన పద్ధతి బాగాలేదు. అనవసరమైన కామెంట్స్ చేశారు."

### పద్ధతి మార్చుకోవాలి

బీఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న రాజకీయాలపై కూడా కడియం స్పందించారు. ముఖ్యంగా ఎర్రబెల్లి దయాకర్ రావుపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. "పాలకుర్తి ప్రజలే ఎర్రబెల్లిని ఛీ కొట్టారు. అహంకారపూరిత మాటల వల్లే ఇలాంటి పరిస్థితి వచ్చింది. పార్టీ ఈ పరిస్థితిలో ఉండటానికి పల్లా రాజేశ్వర్ రెడ్డి లాంటి వారే కారణం. ఇప్పుడు విమర్శలు చేస్తున్న నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారు. ఇలాంటి వారి అందరి చరిత్ర నా దగ్గర ఉంది. ఆ చిట్టా విప్పితే తట్టుకోలేరు. అంటు స్వీట్ వార్నింగ్ ఇచ్చారు.

# కచ్చతీవు రచ్చపై లంక స్పందన

ఈ కచ్చతీవుల వివాదం మన దేశంలో జరుగుతుండగానే తాజాగా శ్రీలంక నుంచి స్పందన వెలువడింది. భారత్‌లో లోక్‌సభ ఎన్నికల వేళ కచ్చతీవు ద్వీపం వ్యవహారం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మారగా దానిపై శ్రీలంక సమాచార శాఖ మంత్రి బందుల గుణవర్ధనె స్పందించారు. అసలు కచ్చతీవు వివాదానికి సంబంధించిన అంశం శ్రీలంక మంత్రి వర్గంలో చర్చకు రాలేదని స్పష్టం చేశారు. కచ్చతీవు సమస్యను శ్రీలంక కేబినెట్ ఇప్పటివరకు చర్చించలేదని మంత్రి వర్గంలో ఉన్న ఏ మంత్రి కూడా ఆ అంశాన్ని లేవనెత్తలేదని తేల్చి చెప్పారు. దీంతో ఈ కచ్చతీవుల వ్యవహారం మన దేశంలో ఇంతటి చర్చకు దారి తీస్తుండగా శ్రీలంక ప్రభుత్వంలో చర్చ జరగలేదని ఆ దేశ మంత్రి చెప్పడం విడ్డూరంగా మారింది.భారత్ - శ్రీలంక మధ్య ఉన్న చిన్న ద్వీపమే ఈ కచ్చతీవు. తమిళనాడులోని రామేశ్వరానికి 19 కిలోమీటర్ల దూరంలో శ్రీలంకలోని జాఫ్నాకు 16 కిలోమీటర్ల దూరంలో ఈ కచ్చతీవు దీవులు ఉన్నాయి. 1974-76 మధ్య అప్పటి మన దేశ ప్రధాని ఇందిరాగాంధీ శ్రీలంక అధ్యక్షురాలు సిరిమావో బండారునాయకెల మధ్య జరిగిన ఒప్పందంలో భాగంగా ఈ దీవిని శ్రీలంకకు అప్పగించారు. ఆ విషయాన్ని గుర్తు చేసిన ప్రధాని మోదీ దేశ సమగ్రత, ప్రయోజనాలను గాలికి వదిలేసి కాంగ్రెస్ పార్టీ కచ్చతీవులను శ్రీలంకకు ఇచ్చేసిందని విమర్శించారు. 50 ఏళ్ల క్రితం కచ్చతీవులను అప్పటి ప్రధాని శ్రీలంకకు ఇచ్చేశారని మోదీ మండిపడ్డారు. ఇక కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ కచ్చతీవులను వెనక్కి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోందని తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు కే అన్నామలై ఇటీవలె వ్యాఖ్యానించారు. ఇక కచ్చతీవు దీవుల గురించి ప్రధాని చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. 50 ఏళ్ల క్రితం జరిగిపోయిన విషయాన్ని సార్వత్రిక ఎన్నికల ముందు దేశంలో చర్చకు తీసుకువచ్చి దాని ద్వారా ఓట్లు పొందాలని ప్రధాని నరేంద్ర మోదీ రాజకీయ ఎత్తుగడలు వేస్తున్నారని మండిపడింది.

# ఏపీ కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా విడుదల

జరుగుతున్నట్లుగానే వైఎస్ షర్మిల కడప లోక్ సభ స్థానం నుంచి పోటీ చేయనున్నారు. కడప ఎంపీ సీటు కోసం వైసీపీ నుంచి అవినాష్ రెడ్డి పోటీ చేస్తుండగా షర్మిల తన సోదరుడితోనే పోటీ పడనున్నారు. ఇక కాకినాడ లోక్ సభ స్థానం నుంచి పల్లం రాజు, రాజమండ్రి లోక్ సభ స్థానం నుంచి గిడుగు రుద్రరాజు, బాపట్ల ఎంపీ సీటు నుంచి జేడీ శీలం, కర్నూలు లోక్ సభ స్థానం నుంచి పీజీ రాంపుల్లయ్య యాదవ్ పోటీ చేయనున్నారు. ఎమ్మెల్యే సీట్ల సంగతికి వస్తే మాజీ మంత్రి, ఏపీ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శైలజానాథ్ శింగనమల అసెంబ్లీ నుంచి పోటీ చేస్తున్నారు. కుప్పం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా ఆవుల గోవిందరాజులును బరిలో నిలుపుతున్నారు. పిఠాపురం అభ్యర్థిగా మేడేపల్లి సత్యానందరావు పోటీ చేస్తున్నారు. అలాగే ఇటీవలే వైసీపీకి రాజీనామా చేసిన కాంగ్రెస్ పార్టీలో చేరిన నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్, చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా సిట్టింగ్ స్థానాల నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేయనున్నారు.

# కల్వకుంట్ల కన్నారావు అరెస్ట్

ఆ పార్టీ శ్రేణులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఇప్పటికే మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో భాగంగా అరెస్ట్ కాగా ఇప్పుడు కల్వకుంట్ల కుటుంబానికి చెందిన మరొకరు అరెస్ట్ కావడం చర్చనీయాంశంగా మారింది. కేసీఆర్ అన్న కుమారుడు కల్వకుంట్ల తేజేశ్వరరావు అలియాస్ కన్నారావు అరెస్ట్ అయ్యారు. కన్నారావును ఆదిభట్ల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ల్యాండ్ కబ్జా ఆరోపణలతో ఇప్పటికే పోలీసులు నోటీసులు ఇవ్వగా అరెస్ట్ కాకుండా ఉండేందుకు ముందస్తు బెయిల్ పిటీషన్ దాఖలు చేయగా దాన్ని న్యాయస్థానం కొట్టేసింది. దీంతో పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. హైదరాబాద్ శివార్లలోని మన్నెగూడ వద్ద రెండెకరాల స్థలాన్ని కబ్జా చేయడానికి కన్నారావు ప్రయత్నించినట్లు బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు.. కన్నారావుతో పాటు మరో 38 మందిపై భూకబ్జా కేసులు నమోదు చేశారు. కాగా కన్నారావుపై ఐపీసీ సెక్షన్లు 307, 447, 427, 436, 148, 149 కింద ఆదిభట్ల పోలీసులు ఈ కేసు నమోదు చేసినట్టు సమాచారం.

మార్చి 3వ తేదీన కన్నారావు, ఆయన అనుచరులు మన్నెగూడాలో ల్యాండ్ కబ్జా చేసే ప్రయత్నం చేసినట్టుగా ఆదిభట్ల సీఐ రాఘవేంద్ర రెడ్డి వివరించారు. శ్రీనివాస్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని 26 మంది కన్నారావు అనుచరులు జేసీబీ సహాయంతో ల్యాండ్‌లో ఉన్న కాంపౌండ్ వాల్‌ను కూలగొట్టినట్టుగా తెలిపారు. స్థలంలో ఉన్న వారిపై దాడి కూడా చేశారని తెలిపారు. జెక్కిడి సురేందర్ రెడ్డి, జెక్కిడి చంద్రారెడ్డి వద్ద 2 కోట్ల డబ్బులు తీసుకొని ల్యాండ్ సెటిల్ చేస్తానని కన్నారావు హామీ ఇచ్చినట్టు సీఐ పేర్కొన్నారు. ఈ కేసులో ఇప్పటివరకు 9 మందిని అరెస్ట్ చేశామని కన్నారావు పాత్రనే కీలకంగా ఉందని సీఐ రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. కన్నారావుపై గతంలో కూడా భూకబ్జా కేసులు ఉన్నట్టు తెలుస్తోందని నేడే కన్నా రావుని అరెస్టు చేశామని తెలిపారు. ఈ కేసులో మొత్తం 26 మందిని గుర్తించామని పరారీలో ఉన్న వారి కోసం గాలిస్తున్నామని తెలిపారు.

# 99 మార్కులు తెచ్చుకున్న స్టూడెంట్ పరీక్షలకు భయపడతాడా.?

అడ్డుకున్నారని ఆరోపించారు. చంద్రబాబు పరిపాలన అంతా మోసాలేనని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. పించన్లు తొలగిస్తారు, సంక్షేమ పథకాలు తీసేస్తారని వ్యాఖ్యానించారు. వైసీపీకి మరోసారి ఓటు వేసి ఆశీర్వదిస్తే ఇంటి వద్దే అవ్వాతాతలకు పింఛన్ ఇచ్చేలా కొనసాగిస్తామని చెప్పారు. చంద్రబాబుకు, కూటమికి ఓటు వేస్తే వాలంటీర్ల వ్యవస్థ రద్దుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరలో పేదలకు, పెత్తందార్లకు మధ్య జరగనున్న ఎన్నికల కురుక్షేత్ర యుద్ధంలో ప్రజలు వైసీపీ పక్షాన ఉన్నారని, వారి ఆశీస్సులతో యుద్ధాన్ని గెలిచి చూపించేందుకు మీరంతా సిద్ధమా అని జగన్ అన్నారు.

### ఎన్నికల మేనిఫెస్టోలో హామీలు నెరవేర్చిన వైసీపీ ప్రభుత్వం

2019 ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలలో 99 శాతం అమలు చేశాం. కానీ చంద్రబాబు ఏ మేనిఫెస్టోను పట్టించుకోరు. ఎన్నికల్లో గెలిచేందుకు అమలు చేయలేని ఎన్నో హామీలను చూపించి ప్రజలను మోసం చేయడంలో దిట్ట. గతంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చని చంద్రబాబు సూపర్ సిక్స్ అంటారు, ఇంటికి కేజీ బంగారం అంటారని.. ఆ మాయమాటలు నమ్మి ఓటు వేస్తే ఏపీ మళ్లీ నాశనం అవుతుంది.

మంచి జరిగిందని భావిస్తే నాకు ఓటు వేయండి. అందుకే ఇంటింటికి వెళ్లి తాము చేసిన మంచిని వివరించి, గడప గడపకు తిరిగి ఓట్లు అడుగుతున్నాం. కొన్ని తోడేళ్లు గుంపులుగా మన మీద దాడికి వస్తోంది. ఎన్నికల్లో ఒంటరికిగా పోటీ చేసే దమ్ము, ధైర్యం వారికి లేదన్నారు వైఎస్ జగన్. జగన్ అనే వ్యక్తిని ఓడించేందుకు 30 పార్టీలు కలిసి వచ్చినా భయపడేది లేదు. ఎన్ని పార్టీలు కలిసొచ్చినా వైసీపీ గెలుపు తథ్యం.

99 మార్కులు తెచ్చుకున్న విద్యార్థి ఏ పరీక్షకు భయపడడు, రాసిన పరీక్షలో 10 మార్కులు వచ్చిన వారికి ఏ పరీక్ష అయినా భయమే. మీ ఇంటికి మేలు జరిగిందని భావిస్తే.. విలువలు, విశ్వసనీయతతో వెళ్తున్న మాకు మరోసారి ఓటు వేసి ఆశీర్వదించండి. సంక్షేమ పథకాలు అందించాం, ప్రజలకు అభివృద్ధి చేశామని చెప్పి ఓట్లు అడిగే నైతిక హక్కు చంద్రబాబుకు లేదంటూ జగన్ మండిపడ్డారు.

# ఈ 6న ఏఐసీసీ మ్యానిఫెస్టో విడుదల

'బీఆర్ఎస్ పదేళ్ళ లో వందేళ్ల విధ్వంసం జరిగింది. సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీ లను ఒక్కొక్కటి అమలు చేస్తూ వస్తున్నాం. ఎన్నికల కోడ్ తర్వాత మిగతా హామీలను అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నాం. కాంగ్రెస్ కు తెలంగాణ కంచుకోట అని లోక్‌సభ ఎన్నికల్లోనూ నిరూపిస్తాం. సభలో మహిళలకు ప్రత్యేక సీట్లు ఏర్పాటు చేస్తాం' అన్నారు.

### కేసీఆర్ కు రేవంత్ రెడ్డి కౌంటర్

అధికారంలో ఉన్నప్పుడు రైతుల ముఖం చూడని కేసీఆర్ 10 సంవత్సరాల తర్వాత అయినా బీఆర్ఎస్ అధినేత పొలం బాట పట్టినందుకు తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. అధికారం కోల్పోయినందుకు, కూతురు జైలుకు పోయినందుకు కేసీఆర్ పై జాలి కలుగుతోందన్నారు. కేసీఆర్ కు ఏ సీజన్ ఎప్పుడు వస్తుందో తెలియదా కేసీఆర్ పాపాలకే ఈ కరువు అని.. కేసీఆర్ పాపాలు మా ఖాతాలో రాయడానికి ప్రయత్నిస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు వేయడానికి 10 నెలల సమయం తీసుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం 65 లక్షల రైతుల ఖాతాలో రైతు బంధు వేసింది. ఇక మిగిలింది 4 లక్షల రైతులే. కావాలని జనరేటర్ తో ప్రెస్ మీట్ పెట్టి విద్యుత్ పోయిందని మా ప్రభుత్వంపై నిందలు వేశారు. బీఆర్ఎస్ పదేళ్ళ ప్రభుత్వం లో మేము ఏదైనా కార్యక్రమం కు పిలుపునిస్తే మమ్మల్ని అరెస్ట్ లు చేశారు. మేం మాత్రం కేసీఆర్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేశాం. మేం తలుచుకుంటే కేసీఆర్ బయటకు వెళ్లే వాడివా. బీఆర్ఎస్ ఖాతాలో 1500 కోట్లు ఉన్నాయి రైతు లకు ఓ 100 కోట్లు సహాయం చేయవచ్చు కదా అని రేవంత్ రెడ్డి సూచించారు.కేసీఆర్ న్యాయమైన సూచనలు ఇస్తే అమలు చేస్తాం. ధాన్యం కొనుగోలు కు ఏర్పాటు చేశాం. మేము ఢిల్లీ వెళ్లిన ప్రతీ సారి రాష్ట్ర హక్కులు సాధిస్తున్నాం. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు పారిపోతున్నారు అందుకే కేసీఆర్ డ్రామాలు ఆడుతున్నారు. బీఆర్ఎస్ చెల్లని వెయ్యి రూపాయల నోటు. జూన్ 9 న ఢిల్లీ రాంలీలా మైదానంలో ఇండియా కూటమి ప్రమాణ స్వీకారం ఉంటుంది. ఎన్నికల కోడ్ లో కొత్తవి అమలు చేయరాదన్నారు రేవంత్ రెడ్డి. కాళేశ్వరం లో అన్ని బొక్కలే ఉన్నాయని, నీళ్లు ఎత్తిపోయడం ఎలా సాధ్యమని కేసీఆర్ ను, బీఆర్ఎస్ నేతల్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కార్ ప్రాధాన్యత త్రాగు నీరు పొదుపు గా నీరు వాడుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ కు 40 వస్తే అంటే.. మోదీకి 400 అని కేటీఆర్ ఒప్పుకున్నట్లేనా.. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రజలకు అర్థమైందన్నారు.

# అభివృద్ధి,సంక్షేమం, శాంతి భద్రతలకు పట్టం కట్టండి

**పెంటపాడు** అభివృద్ధి,సంక్షేమం, శాంతిభద్రతల కోసం ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి, తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొట్టు సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. పెంటపాడు మండలం దర్శిపర్రు గ్రామంలో సోమవారం రాత్రి జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. మండల పార్టీ ప్రెసిడెంట్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైగాల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు మాట్లాడుతూ రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన తాను దర్శిపర్రు గ్రామ అభివృద్ధికి ఎంతో చేశానని చెప్పారు. గ్రామానికి రహదారి సౌకర్యం, మంచినీటి సమస్య పరిష్కారానికి మూడో వాటర్ ట్యాంక్ నిర్మాణం, ఇంటింటికి ఉచితంగా కుళాయిలు.... ఇలా ఎన్నో చేశానన్నారు. మాట నిలబెట్టుకున్న వాడే నాయకుడని, దానికి తాను కట్టుబడి ఉంటానన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు అవసరార్థం మాట ఇచ్చి అవసరం తీరిపోయాక ఆ మాటను మరిచిపోయే నాయకులను నమ్మవద్దన్నారు. బిస్లరీ వాటర్ లో స్నానం చేయిస్తానని గ్రామస్తులకు పంచాయతీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన నాయకులు ఏమయిపోయారని ఆయన ప్రశ్నించారు. తాను తొలిసారి ఎమ్మెల్యే అయినప్పుడు 55 మందికి, రెండోసారి 130 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చానని, ఇవి కాకుండా ఇంతవరకు ఒక్క స్థలం ఇచ్చిన నాయకుడు ఎవరైనా ఉన్నారా అని ఆయన సవాల్ విసిరారు. చంద్రబాబు ముందు నుంచి కాపు వ్యతిరేకి అని విమర్శించారు. కాపుల నుంచి ఎవరన్నా నాయకుడిగా ఎదిగితే చూసి సహించలేడు అన్నారు. ఎవరు ఎదగకుండా అనగతొక్కేస్తాడని మండిపడ్డారు. ఆ విధంగానే వంగవీటి రంగాను హత్య చేయించాడని ఆరోపించారు. చిరంజీవి అధికారం కోసం ప్రజారాజ్యం పార్టీని పెడితే దానిని కాంగ్రెస్ లో విలీనం చేసే వరకు వెంటాడి వేటాడాడు అన్నారు. నేడు పవన్ కళ్యాణ్ ను ప్యాకేజీలతో లొంగదీసుకుని కట్టు బానిసను చేశాడు అన్నారు. జనసేన పార్టీని లేకుండా చేసేయడానికే తెలుగుదేశం నాయకులను జనసేనలోకి పంపించి వారికే టిక్కెట్లు వచ్చేలాగా కుట్ర పన్నాడని మంత్రి కొట్టు ఆరోపించారు. ఇంకా పవన్ కళ్యాణ్ చంద్రబాబు భజన చేయడం జన సైనికులు కర్మ అని పేర్కొన్నారు. 2014 ఎన్నికల్లో లబ్ధి కోసం చంద్రబాబు ప్రకటించిన కాపు రిజర్వేషన్లు అమలు చేయమని ముద్రగడ పద్మనాభం ఉద్యమిస్తే తన మనుషులతో రైలు తగలబెట్టించి కాపు ఉద్యమకారులపై తప్పుడు కేసులు పెట్టించాడని ధ్వజమెత్తారు. ముద్రగడ కుటుంబాన్ని చిత్రహింసలకు గురి చేసారని కాపు జాతి మరిచిపోదన్నారు. అటువంటి చంద్రబాబును పట్టుకుని వేలాడుతున్న పవన్ కళ్యాణ్ కోసం, జనసేన పార్టీ కోసం కాపు సామాజిక వర్గం పనిచేసే పరిస్థితి లేదన్నారు. కాపులంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

# ఏపీలో కలెక్టర్లు, ఎస్పీల బదిలీ

**విజయవాడ :** ఏపీలో ఐదుగురు ఎస్పీలు, ఓ ఐజీ, ముగ్గురు కలెక్టర్లపై బదిలీ వేటు వేసింది ఈసీ. గుంటూరు రేంజ్ ఎఢ పాలరాజును బదిలీ చే?శారు. ప్రకాశం ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి , పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డి, చిత్తూరు ఎస్పీ జాషువా, అనంతపురం ఎస్పీ అంబురాజన్ , నెల్లూరు ఎస్పీ కె.తరములేశ్వర్ రెడ్డిపై బదిలీ వేటు వేసారు. బదిలీ అయిన అధికారులు తమ కింది వారికి తక్షణం బాధ్యతలు అప్పగించి తప్పుకోవాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చే?సంది. బదిలీ అయిన అధికారులు ఎన్నికలు పూర్తయ్యే వరకూ విధుల్లో ఉండకూడదని స్పష్టం చేశారు. సాయంత్రం 5 గంటల్లోపు బదిలీ అయిన వారి స్థానంలో కొత్తవారి భర్తీకి ముగ్గురు ఆఫీసర్లతో ప్యానల్ పంపాలని సూచించింది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత చిలూకలూరిపేటలో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్న బహిరంగసభలో గందరగోళం ఏర్పడింది. ఈ సందర్భంగా విధుల్లో ఉండాల్సిన ఎస్పీలు నిర్లక్ష్యంగా వ్యవహరించారని సభను విఫలం చేయడానికి ప్రయత్నించారన్న ఆరోపణలు వచ్చాయి. దీనిపై సీఈవో నివేదికను.. కేంద్ర ఎన్నికల సంఘానికి పంపారు.

చివరికి చర్యలు తీసుకున్నారు. పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డిపై టీడీపీ నేతలు చాలా కాలంగా ఆరోపణలు చేస్తున్నారు. ఆయన వైసీపీ కార్యకర్తలాగా వ్యవహరిస్తున్నారని పలుమార్లు ఫిర్యాదులు చేశారు. పల్నాడులో శాంతిభద్రతలు దిగజారుతున్నా వైసీపీ నేతలకే మద్దతుగా ఉంటున్నారని అంటున్నారు. నెల్లూరు ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి పైనా ఇదే విధమైన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత రాజకీయ హింస పలు జిల్లాల్లో చోటు చోసుకుంది. ప్రకాశం జిల్లాలోని గిద్దలూరు, నంద్యాల జిల్లాలోని ఆళ్లగడ్డలో రాజకీయ హత్యలు చోటు చేసుకున్నాయి. అలాగే పల్నాడు జిల్లాలోని మాచర్లలో దాడులు చోటు చేసుకున్నాయి. ఈ మూడు ఘటనలను ఈసీ సీరియస్ గా తీసుకుంది. హింసను అరికట్టడంలో ఎందుకు విఫలమయ్యారో చెప్పాలని మూడు జిల్లాల ఎస్పీలను ఈసీ ఆదేశించింది. అంతే కాదు నేరుగా హాజరై ఈ వివరణ ఇవ్వాలని ఆదేశాలు పంపింది. దీంతో ప్రకాశం, పల్నాడు, నంద్యాల ఎస్పీలు సీఈవో ముందు హాజరై వివరణ ఇచ్చారు.

వారి వివరణ తీరు ఏ మాత్రం సంతృప్తికరంగా లేదనుకున్న ఈసీ బదిలీ వేటు వేసింది. అనంతపురం ఎస్పీ అన్బురాజన్, చిత్తూరు ఎస్పీ జాషువా చాలా కాలంగా.. వైసీపీ నేతలు చెప్పినట్లే చేస్తున్నారన్న ఫిర్యాదులు ఉన్నాయి. ఐజీ పాలరాజుపై కూడా ఫిర్యాదులు వెళ్లడంతో విచారణ జరిపిన ఈసీ బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకుంది. ముగ్గురు కలెక్టర్లపైనా ఈసీ బదిలీ వేటు వేసింది. కృష్ణా, అనంతపురం, తిరుపతి జిల్లాల కలెక్టర్లపైనా వేటు వేసింది. వీరు వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని వర్ల రామయ్య నేతృత్వంలో టీడీపీ బృందం ఈసీకి ఫిర్యాదు చేసింది. వీరంతా తక్షణం విధుల నుంచి వైదొలగాలని.. ఎన్నికలు అయ్యే వరకూ ఎన్నికల సంబంధ విధులు అప్పగించవద్దని స్పష్టం చేసింది.


# దళితులకు ఈటల క్షమాపణ చెప్పాలి

## - కాంగ్రెస్ ఎస్సీ సెల్

**హైదరాబాద్** దళితులకు, మీడియా ప్రతినిధులకు క్షమాపణ చెప్పిన తర్వాతనే ఈటల రాజేందర్ మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలో తిరగాలని కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ హెచ్ఆర్ మోహన్ డిమాండ్ చేశారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో దళితులపైన మీడియా ప్రతినిధుల పైన దాడిని ఖండిస్తూ హాప్సిగూడలో కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పల ప్రెస్ క్లబ్ లో ఈటెల రాజేందర్ హుజురాబాద్ లో చేసిన అన్యాయాల గురించి మీడియా సమావేశం నిర్వహిస్తే బిజెపి నాయకులు ప్రెస్ క్లబ్ లో చొరబడి దళితులపైన మీడియా ప్రతినిధుల పైన చర్యను సిగ్గుమాలిన చర్య భావిస్తున్నామన్నారు. బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో లేకుండానే బిజెపి నాయకులు గుండాయిజానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. దళితులకు క్షమాపణ చెప్పిన తరువాత మల్కాజిగిరి లో తిరగాలని డిమాండ్ చేశారు. రాజేందర్ స్పందించకుంటే దళితులు అడుగడుగునా అడ్డుకుంటారని హెచ్చరించారు.

# కొత్త లుక్స్‌లో మహేశ్ బాబు


## రాజమౌళి సినిమా కోసమేనా అంటూ కామెంట్స్



సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే సెలబ్రిటీల్లో స్టార్ హీరో మహేశ్ బాబు ఒకరు. తాజాగా ఆయన షేర్ చేసిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఇటీవలే 'గుంటూరు కారం'తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆయన ప్రస్తుతం తదుపరి సినిమా షూట్ కోసం సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలోనే స్టైలిష్ లుక్‌లో ఉన్న ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు. వాటిని చూసిన ఫ్యాన్స్ రాజమౌళి సినిమా కోసమేనా ఈ లుక్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు. దీంతో ఎస్ఎస్ఎంబి 29 హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్‌లోకి వచ్చింది. మరోవైపు మహేశ్-రాజమౌళి ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరో వార్త కూడా షేర్ అవుతోంది. దీనికి రాజమౌళి తండ్రి విజయేంద్రప్రసాద్ కథను అందిస్తోన్న విషయం తెలిసిందే. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. 'నాకు, రాజమౌళికి దక్షిణాఫ్రికా రచయిత విల్బర్ స్మిత్ నవలలు చాలా ఇష్టం. ఆయన రాసిన చాలా పుస్తకాలు చదివాం. వాటి ఆధారంగా ఈ సినిమా స్క్రిప్ట్‌లో కొన్ని సన్నివేశాలు రాశాం' అని అన్నారు. దీంతో మహేశ్ ఫ్యాన్స్ ఖుష్ అవుతున్నారు. యాక్షన్ మూవీ కావడంతో ఈ సినిమాకు ఎక్కువ రోజులు ప్రీ-ప్రొడక్షన్ వర్క్ చేస్తోన్నారు. సినిమా కథకు తగినవిధంగా పాత్రలు, వాటి స్కెచ్‌లను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే కథా నేపథ్యానికి సంబంధించిన సెట్స్ డిజైన్ పైనా కసరత్తు చేస్తున్నట్లు టాక్. ఇక ఈ సినిమాలో మహేశ్ ఎనిమిది లుక్స్‌లో కనిపించనున్నట్లు తెలుస్తోంది. వాటికి సంబంధించి స్కెచ్‌లు పూర్తయ్యాయని సమాచారం. ఈ భారీ ప్రాజెక్ట్‌కు 'మహారాజ్' అనే టైటిల్‌ను అనుకుంటున్నారని కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. గుంటూరు కారం'చిత్రంతో అలరించిన సూపర్‌స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం రాజమౌళితో ÷ూఓః29 సినిమా చేయడానికి సన్నద్ధమవుతున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. అలాగే మహేష్‌పై ఫొటో షూట్ కూడా జరిగింది. త్వరలో షూటింగ్ మొదలవుతుందని ఇటీవల మహేశ్ ఓ వేదికపై వెల్లడించారు. చిత్రీకరణ కోసం ఎ÷-జగైటింగ్‌గా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. తాజాగా మహేష్ లేటెస్ట్ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.. ట్రెండీ లుక్‌లో మహేష్ ఆకట్టుకుంటు న్నారు. రాజమౌళి సినిమా కోసం మహేష్ వర్కౌట్స్ చేస్తున్నారు. అలాగే రాజమౌళి స్క్రిప్ట్ ÷నైల్ చేయడంతోపాటు ప్రీ ప్రొడక్షన్ వర్క్ చేస్తున్నారు. ఆర్టిస్టులను ఫైనల్ చేసే పనిలో ఉన్నారు.. ఇక రెండు మూడు నెలల్లో షూటింగ్ పనులు మొదలయ్యే అవకాశాలున్నాయి.

# ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా

## ఏప్రిల్ 8న పుష్ప-2 ది రూల్ టీజర్ విడుదల



ప్రపంచవ్యాప్తంగా సినిమా ప్రేక్షకులు ఎదురుచూస్తున్న చిత్రం పుష్ప-2 ది రూల్. పుష్ప ది రైజ్‌తో ప్రపంచ సినీ ప్రేమికులను అమితంగా ఆకట్టుకోవడమే ఇందుకు కారణం. ఈ చిత్రంలో ఐకాన్‌స్టార్ నటనకు, బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వ ప్రతిభకు అందరూ ఫిదా అయిపోయిన సంగతి తెలిసిందే. అయితే ఇక ప్రస్తుతం నిర్మాణంలో వున్న సీక్వెల్ పుష్ప-2 ది రూల్ గురించి ఎటువంటి అప్‌డేట్ అయినా సన్సేషన్. తాజాగా చిత్ర యూనిట్ ఇచ్చిన అప్‌డేట్‌తో అటు ఐకాన్‌స్టార్ అభిమానులు, ఇటు పుష్ప ప్రేమికులు సంబరాల్లో వున్నారు. ఏప్రిల్ 8న ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేస్తున్నట్లుగా ప్రకటించారు మేకర్స్. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా జీనియస్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన పుష్ప ది రైజ్.. ఎంతటి సంచలన విజయం సాధించిందో ప్రత్యేకంగా గుర్తు చేయాల్సిన అవసరం లేదు. 2021 బిగ్గెస్ట్ కమర్షియల్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది పుష్ప. అల్లు అర్జున్ కెరీర్ లోనే అతిపెద్ద విజయంగా నిలవడంతోపాటు.. తనకు జాతీయస్థాయి అవార్డు తెచ్చి పెట్టిన చిత్రంగా పుష్ప నిలిచింది. దీంతో దీనికి సీక్వెల్ గా తెరకెక్కుతోన్న పుష్ప-2 ద రూల్ చిత్రం పై భారీ అంచనాలు పెరిగాయి. 2024 ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ గా విడుదల చేయనున్నట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే. **నటీనటులు:** అల్లు అర్జున్, రష్మిక మందన్న, ఫహాద్ ఫాజిల్, ధనుంజయ్, సునీల్, అనసూయ భరద్వాజ్ తదితరులు

# సినీ రచయిత రామకృష్ణ కన్నుమూత

**- సినీ పరిశ్రమలో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ సినీ రచయిత శ్రీ రామకృష్ణ (74) కన్నుమూశారు.**



అనారోగ్యంతో బాధపడుతున్న రామకృష్ణ ఆరోగ్య క్షీణించడంతో సోమవారం రాత్రి 8 గంటలకు తేనాపేటలోని అపోలో హాస్పిటల్‌లో తుదిశ్వాస విడిచారు. ఆయన స్వస్థలం గుంటూరు జిల్లా తెనాలి. 50 ఏళ్ల కిందట చెన్నైలో స్థిరపడ్డారు. ఆయనకు భార్య స్వాతి, కుమారుడు గౌతమ్ ఉన్నారు. తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు తెలుగు డబ్బింగ్ చెప్పే గాయకుడు మనోను ఆయనకు పరిచయం చేసింది శ్రీరామకృష్ణే. 300 చిత్రాలకు పైగా డబ్బింగ్ రచయితగా పనిచేశారు. గతంలో బొంబాయి, జెంటిల్‌మెన్, చంద్రముఖి తదితర 300 చిత్రాలకు పైగా అనువాద రచయితగా పనిచేసిన శ్రీ రామకృష్ణ బాలమురళీ ఎంఏ, సమాజంలో స్త్రీ చిత్రాలకు దర్శకత్వం వహించారు. దర్శకులు మణిరత్నం, శంకర్ అన్ని చిత్రాలకు మాటలు రాసిన శ్రీరామకృష్ణ, రజనీకాంత్ దర్బార్ చిత్రానికి చివరిగా మాటలు అందించారు. ఆయన పార్థివ దేహానికి మంగళవారం ఉదయం సాలిగ్రామంలోని శ్మశాన వాటికలో అంత్యక్రియలు జరుగుతాయని ఆయన కుమారుడు గౌతం తెలిపారు.

# కొత్త కాన్సెప్టుతో అభిషేక్ పిక్చర్స్

టాలీవుడ్‌లోని ప్రముఖ నిర్మాణ సంస్థలలో ఒకటైన అభిషేక్ పిక్చర్స్ ఎల్లప్పుడూ ఎక్సయిటింగ్ కాన్సెప్ట్‌లతో ముందుకొస్తుంది. ప్రొడక్షన్ బ్యానర్ వారి ప్రొడక్షన్ నెం. 9ని అనౌన్స్ చేసింది. సినిమా అనౌన్స్ మెంట్ పోస్టర్ అఘోరాలు ఫెరోషియస్ గా నడుస్తున్నట్లు చూపిస్తుంది. పుర్రెలు, అగ్ని, మంచు పర్వతాలు, యూనివర్స్ ను అద్భుతంగా చూపిస్తున్న ఈ పోస్టర్ మంత్రముగ్ధులను చేస్తుంది. సినిమాలో ఆధ్యాత్మిక అంశాలున్నాయని పోస్టర్ ద్వారా తెలుస్తోంది. పోస్టర్‌పై స్మరామి నారాయణన్ తత్వమవ్యయం అని రాయడం చాలా ఆసక్తికరంగా ఉంది. లార్జర్ దెన్ లైఫ్ కథతో భారీ ఎత్తున రూపొందుతున్న ఈ

# గీతగోవిందంలా బ్లాక్‌బస్టర్ కావాలి

## ఫ్యామిలీ స్టార్ మూవీ ప్రీరిలీజ్ వేడుకల్లో దిల్ రాజు



విజయ్ దేవరకొండ నటిస్తున్న ఫ్యామిలీ స్టార్ సినిమా మరో నాలుగు రోజుల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ ను హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ , నిర్మాత దిల్ రాజు, హీరోయిన్ మృణాల్ ఠాకూర్ పాల్గొన్నారు. 'ఫ్యామిలీ స్టార్' సినిమా హైలైట్స్ ఈ కార్యక్రమంలో వివరించారు. ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ.. ఫ్యామిలీ స్టార్ సినిమా విషయంలో ప్రతి అంశం పాజిటివ్ గా కనిపిస్తోంది. పాటలు, ట్రైలర్ మీరు చూశారు మీ అందరికీ నచ్చింది. అందుకే మీలోనూ ఆ హ్యాపీనెస్ కనిపిస్తోంది. పరశురామ్ ఈ కథ చెప్పగానే అందులోని పాయింట్ నన్ను ఎగ్జైట్ చేసింది. స్టోరీని డెవలప్ చేశాక మేమంతా ఇంప్రెస్ అయ్యాం. విజయ్, పరశురామ్ కలిసి గీత గోవిందం లాంటి బ్లాక్ బస్టర్ చేశారు. ఈ సినిమా కూడా వాళ్ల కాంబినేషన్ లో సక్సెస్ అవుతుందనే నమ్మకం ఏర్పడింది. ఫ్యామిలీ స్టార్ కు విజయ్ క్యారెక్టరైజేషన్ వెన్నెముక లాంటిది. విజయ్ నవ్విస్తాడు, ఏడిపిస్తాడు, ఫైట్ చేస్తాడు, ఫ్యామిలీ కోసం ఆలోచిస్తాడు, అమ్మాయిని ప్రేమిస్తాడు, ఆమెను ద్వేషిస్తాడు, రొమాన్స్ చేస్తాడు..ఇలా అన్ని షేడ్స్ హీరో క్యారెక్టర్ లో ఉన్నాయి. విజయ్ ఈ సినిమాలో 360 డిగ్రీస్ క్యారెక్టర్ చేశాడని చెప్పవచ్చు. ఇది కేవలం ఫ్యామిలీ స్టోరీ మాత్రమే కాదు లవ్ స్టోరీ కూడా ఉంటుంది. 30 పర్సెంట్ ఫ్యామిలీ స్టోరీ, 70 పర్సెంట్ లవ్ స్టోరీ ఉంటుంది. మృణాల్ లక్కీ హీరోయిన్. సీతారామం, హాయ్ నాన్న సక్సెస్ తర్వాత ఫ్యామిలీ స్టార్ తో ఆమె హ్యాట్రిక్ అందుకోబోతోంది. దర్శకుడు పరశురామ్ ఈ సినిమా కోసం ఎంతో కష్టపడుతున్నాడు. ఇప్పుడు కూడా డబ్బింగ్, మిక్సింగ్ వర్క్ చేయిస్తున్నాడు. మా సంస్థలో విజయ్ తో తను చేస్తున్న సినిమాను సక్సెస్ చేయాలనే తపన పరశురామ్ లో ఉంది. ఈ సినిమాకు పనిచేసిన టెక్నికల్ టీమ్ కూడా ఎంతో ఇన్వాల్వ్ అయ్యింది. సినిమాటోగ్రాఫర్ కేయూ మోహనన్, ఎడిటర్ మార్తాండ్ వెంకటేష్, ఆర్ట్ ఏఎస్ ప్రకాష్, మ్యూజిక్ డైరెక్టర్ గోపీసుందర్..ఇలా వీళ్లంతా తమ బెస్ట్ ఇచ్చారు. మా సంస్థలో ఎన్నో ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ వచ్చాయి. ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ విషయంలో నా గురి తప్పలేదు. ఒక్క శ్రీనివాస కల్యాణం సినిమా మాత్రమే అనుకున్నంత ఫలితం రాలేదు. మన ఇండియన్ కల్చర్ లోనే ఫ్యామిలీ అంటే మనకొక విడదీయని అనుబంధం ఉంటుంది. అలాంటి కుటుంబానికి తను అండగా నిలబడి అభివృద్ధిలోకి తీసుకొచ్చేవారు ఎందరో ఉంటారు. అలాంటి వారంతా ఫ్యామిలీస్టార్స్ అని చెప్పడమే ఈ సినిమా ఉద్దేశం. అమెరికా లాగ మనం పదహారేళ్లకు పిల్లల్ని వారి దారిన వారిని వదిలేయం. రెండు మూడు తరాలు కలిసి ఉంటాయి. ఆ ఫ్యామిలీ వ్యాల్యూస్ ఈ సినిమాలో కనిపిస్తాయి. ఏప్రిల్ 5 నాకు ఎంతో స్పెషల్. ఆ రోజుతో దిల్ సినిమా రిలీజ్ తో నేను రాజు నుంచి దిల్ రాజు అయ్యాను. అప్పటి నుంచి మొన్నటి బలగం సినిమా వరకు మీరూ, ప్రేక్షకులూ ఎంతో సపోర్ట్ చేశారు. ఆ సపోర్ట్ ఇకపైనా కొనసాగాలి. మీడియా మిత్రులు వారి కుటుంబ సభ్యులతో ఒక గెట్ టు గెదర్ ఏర్పాటు చేస్తున్నాం. అలాగే మీడియా మిత్రుల ఫ్యామిలీస్ కోసం ఫ్యామిలీ స్టార్ స్పెషల్ షో అరేంజ్ చేస్తున్నాం. సినిమా ప్రమోషన్ లో భాగంగా ఎనర్జిటిక్ గా పాటలు పాడుతున్నా, డ్యాన్సులు చేస్తున్నా. అంతేగానీ స్క్రీన్ మీద నటించే ఆలోచన లేదు. విజయ్ హీరోగా మా సంస్థలో ఓ భారీ పాన్ ఇండియా మూవీ ఉంటుంది. దానికి స్క్రిప్ట్ రెడీ అయ్యింది. ప్రీ ప్రొడక్షన్ వర్క్ కు టైమ్ పట్టేలా ఉంది. అదంతా పూర్తయ్యాక ఆ మూవీ తప్పకుండా సెట్స్ మీదకు తీసుకెళ్తాం. విజయ్ ప్రొడ్యూసర్స్ గురించి ఆలోచించే హీరో. అందుకే అతనితో మరో రెండు సినిమాలు చేయబోతున్నా. అన్నారు. హీరోయిన్ మృణాల్ ఠాకూర్ మాట్లాడుతూ - సీతారామం సినిమాకు వర్క్ చేస్తున్నప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమలో నాకు ఇంత గొప్ప కెరీర్ ఉంటుందని అనుకోలేదు. సీతారామం తర్వాత హాయ్ నాన్న వంటి మంచి స్క్రిప్ట్ దొరికింది. ఈ రెండు సినిమాల తర్వాత నేను చేసే సినిమాల స్పెషల్ గా ఉండాలని అనుకున్నా. అలాంటి స్పెషల్ స్కిప్ట్ ను పరశురామ్ గారు నెరేట్ చేశారు. గోవర్ధన్, ఇందూ, బామ్మ ఇతర క్యారెక్టర్స్ మధ్య బ్యూటిఫుల్ గా స్టోరీ ఉంటుంది. హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ..- మనకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడి నేనున్నా అని ధైర్యం చెప్పే పర్సన్ ఫ్యామిలీలో ఒకరు ఉంటారు. ఆ ఒక్కరే ఫ్యామిలీ స్టార్. మా కుటుంబంలో మా నాన్న ఫ్యామిలీ స్టార్. డైరెక్టర్ పరశురామ్ ఈ కథ చెప్పినప్పుడు ఆయన లైఫ్ లోని అనుభవాలను ఊహించుకుంటూ చెప్పాడు. కథ వింటున్నప్పుడు మాత్రం నాకు మా నాన్న గుర్తొచ్చాడు. ఫ్యామిలీ కోసం ఆయన పడిన తపన గుర్తుకువచ్చింది. అందుకే ఈ సినిమాలో హీరో క్యారెక్టర్ కు గోవర్ధన్ అనే పేరు పెట్టమని చెప్పాను. ఎందుకంటే ఆ పేరు పెట్టుకున్న తర్వాత ఎమోషన్స్ పలికించడం సులువు అవుతుంది. ఆయన ఎలా ఫ్యామిలీ కోసం పనిచేసేవారో గుర్తుకువస్తుంటుంది. ఏప్రిల్ 5న ఫ్యామిలీ స్టార్ రిలీజ్ అవుతోంది. ఏప్రిల్ 8న నాన్న బర్త్ డే. ఈ సినిమా విషయంలో ఆయన గర్వపడతారని ఆశిస్తున్నానని అన్నారు.

# జివి ప్రకాష్ కుమార్, ఐశ్వర్య రాజేష్

## 'డియర్' నుంచి భలే వెడ్డింగ్ పాట విడుదల



జివి ప్రకాష్ కుమార్, ఐశ్వర్య రాజేష్ జంటగా నటిస్తున్న కామెడీ ఫ్యామిలీ డ్రామా 'డియర్'. ఆనంద్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. నట్‌మెగ్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర పై వరుణ్ త్రిపురనేని, అభిషేక్ రామిశెట్టి, జి పృథ్వీరాజ్ నిర్మించారు. తెలుగు, తమిళ భాషల్లో ఈ సినిమా విడుదలకు ఒక్కరోజు గ్యాప్ ఉంటుంది. తమిళ వెర్షన్ ఏప్రిల్ 11న విడుదల కానుండగా, తెలుగు వెర్షన్ ఏప్రిల్ 12న విడుదల కానుంది.తాజాగా డియర్ నుంచి భలే వెడ్డింగ్ పాటని విడుదల చేశారు. ఈ చిత్రానికి మ్యూజిక్ కూడా అందిస్తున్న జివి ప్రకాష్ కుమార్ ఈ పాట ని ఫుట్ ట్యాపింగ్ వెడ్డింగ్ నెంబర్ గా కంపోజ్ చేశారు.రాకేందు మౌళి లిరిక్స్ అందించిన ఈ పాటని నారాయణన్ రవిశంకర్, సిందూరి విశాల్ గ్రేస్ ఫుల్ గా ఆలపించారు. ఈ పాటలో జివి ప్రకాష్ కుమార్, ఐశ్వర్య రాజేష్ కెమిస్ట్రీ బ్యూటీఫుల్ గా వుంది. ఈ వెడ్డింగ్ నెంబర్ లో వారి డ్యాన్స్ మూమెంట్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సినిమా ఆంధ్రా థియేట్రికల్ హక్కులను అన్నపూర్ణ స్టూడియోస్ కొనుగోలు చేయగా, ఏషియన్ సినిమాస్ తెలంగాణ థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకుంది. హ్యూజ్ థియేట్రికల్ చైన్ బిజినెస్లు ఉన్న ప్రొడక్షన్ , డిస్ట్రిబ్యూషన్ సంస్థల బ్యాకింగ్ తో ఈ చిత్రం తెలుగు రాష్ట్రాల్లో చాలా గ్రాండ్ గా విడుదల కానుంది.డియర్‌లో కాళి వెంకట్, ఇళవరసు, రోహిణి, తలైవాసల్ విజయ్, గీతా కైలాసం, నందిని ఇతర కీలక పాత్రలలో నటిస్తున్నారు

# బిల్డర్లకు అధికారులు దాసోహమా.?

- రహదారి పైనే అక్రమ సెల్లార్, స్టిల్ట్ లో షట్టర్లు
- రెండంతస్తులకు అనుమతులు అక్రమంగా 5 అంతస్తుల అపార్ట్మెంట్ నిర్మాణాలు
- లంచాలు ఇస్తే అటువైపు కన్నెత్తి చూడని టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది
- రెండు ఇటుకలు, ఒక చౌకొట్ తీసివేయడమే కూల్చివేతలా.?
- సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో లంచాలదే రాజ్యం

సీతాఫలమండి (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ నియోజకవర్గంలో అక్రమ నిర్మాణాలకు కొదవ లేకుండా పోయింది. ఎక్కడపడితే అక్కడ అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్త నట్లు వ్యవహరిస్తున్నారు. అందులో భాగంగా సీతాఫలమండి డివిజన్ పరిధిలోని రహదారిపై అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం చేయడం







సర్వసాధారణంగా మారింది. టౌన్ ప్లానింగ్ అధికారులకు లంచాలు ఇస్తే చాలు ఆ రహదారి పైన సెల్లార్ తో కూడిన అక్రమ నిర్మాణాలు, అక్రమాంతస్తులు దర్జాగా చేసుకోవచ్చు ఎందుకంటే అధికారులకు, ప్రజా ప్రతినిధులకు లంచాలు ఇచ్చామన్న ధీమతోనే ఈ అవినీతి అక్రమాలకు స్థానిక కార్పొరేటర్లు తోడు కావడంతో ఇక అక్రమ నిర్మాణాలను ప్రశ్నించే నాధుడు లేకుండా పోయాడు. అనుమతులు రెండంతస్తులకు తీసుకొని ఐదాస్తులు నిర్మాణం చేయడం సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో సర్వసాధారణంగా మారింది. రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని ఏకంగా కమర్షియల్ అపార్ట్మెంట్ లు నిర్మాణం ఇక్కడ జరుగుతుంది వివిఎం కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి నిబంధనలు తుంగలో తొక్కి అధికారులకు ప్రజాప్రతినిధులకు లంచాల ఎరచూపి అక్రమ నిర్మాణాలు చేయడం ఇక్కడ సర్వసాధారంగా మారింది. రెండు అంతస్తులకు అనుమతులు రెండు అనుమతులు తీసుకొని ఒకే భవనం నిర్మించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇదంతా సెక్షన్ ఆఫీసర్ కనుసైగల్లో జరుగుతుందని దీనికి సిబ్బంది సహకరించడంతో బిల్డర్లు అక్రమ నిర్మాణాలు చేసి యదేచ్ఛగా అమాయక ప్రజలకు అమ్ముతున్నారు. అక్రమ అంతస్తులకు అసలు రిజిస్ట్రేషన్ లు జరగడం లేదు అయినా అక్రమ నిర్మాణాలు, అక్రమ అంతస్తులు కొనసాగుతూనే ఉన్నాయి దీనికంతా కారణం టౌన్ ప్లానింగ్



అధికారులు, సిబ్బంది అని స్థానికులు ఆరోపిస్తున్నారు. సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి దందా ఆగేదెప్పుడు అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఫిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోరని ఇక సిబ్బంది ఆడిందే ఆట పాడిందే పాట గా సాగుతోంది.

### తూతూ మంత్రంగా కూల్చివేతలు, తిరిగి నిర్మాణాలు

సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అధికారులు సిబ్బంది అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు. పొరపాటున ఏదైనా పత్రికలో కథనం వస్తే ఆగామేఘాల మీద వెళ్లి ఒక చోట ఒక కిటికి రెండు ఇటుకలు తొలగించి చేతులు దులుపుకుంటారు. కూల్చి వేసాం అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఎలివేషన్, పిల్లర్లు స్లాబును పూర్తిగా కూల్చివేసి అందులో ఉన్న ఇనుప రాడ్లను గ్యాస్ కట్టారుతో పూర్తిగా కట్ చేయరు ఎందుకంటే ముందుగానే వాళ్లతో అక్రమ ఒప్పందం చేసుకుని లంచాలు తీసుకుంటారన్న ఆరోపణలు ఉన్నాయి. తిరిగి ఆ అక్రమ నిర్మాణ దారుడు నెల రోజుల్లోనే ఇంటి నిర్మాణం పూర్తి చేసి పత్రికా విలేకరులకు ఫిర్యాదుదారులకు ఏం చేయలేరని సవాల్ విసురుతున్నారు దీనికి అంతా కారణం టౌన్ ప్లానింగ్ అధికారుల సిబ్బంది లంచాల బుద్ధి అంటూ స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైన జోనల్ కమిషనర్, జిహెచ్ఎంసి కమిషనర్ స్పందించి ఈ అక్రమ నిర్మాణాలను పూర్తిస్థాయిలో కూల్చివేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయిన రైతులు

- రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం
- 2లక్షల రుణమాఫీ ఏమయ్యిందో చెప్పాలి
- కరీంనగర్ రైతుదీక్షలో ఎంపి బండి సంజయ్



**కరీంనగర్ :** కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి ఓట్లేసిన రైతులను నట్టేట ముంచారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ విమర్శించారు. కరీంనగర్ లో ఆయన రైతు దీక్ష చేపట్టారు. వంద రోజుల్లో రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు ఎకరాకు రూ.15 వేలు ఇస్తానన్న హామీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు అమలు చేయలేదని, పంట నష్టపోయిన రైతులకు పరిహారంలో జాప్యమెందుకని నిలదీశారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ఎండగట్టడంతో రైతులకు భరోసా ఇచ్చేందుకే 'రైతు దీక్ష' చేపట్టినట్లు చెప్పారు. కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో రైతులతో కలిసి బండి సంజయ్ 'రైతు దీక్ష' కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నమ్మి ఓటేసిన రైతులు మోసపోయారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని చేతులెత్తేసిందన్నారు.కోట్లాది రూపాయల ప్రకటనలతో 6 గ్యారంటీలను అమలు చేసినట్లుగా ప్రచారం చేస్తున్నారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.15 వేలు ఎందుకు ఇవ్వడం లేదు?. రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు అమలు చేయడం లేదు?. వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామన్న హామీ ఏమైందని బండి సంజయ్ ప్రశ్నించారు. వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనయ్ వెంటనే బోనస్ ప్రకటించాలన్నారు. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా వడ్లన్నీ ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, సమగ్ర పంటల బీమా పథకాన్ని ఎందుకు తీసుకురాలేదు?. అకాల వర్షాలతో పంట నష్టపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. చేతికందిన పంట నీళ్లపాలైందన్నారు. అకాల వర్షాలకు రాలిపోయిన మామిడి పిందెలను, రాలిన వడ్ల కంకులను మీడియాకు చూపిస్తూ. సాగునీరు లేక పంట ఎండిపోయి రైతులు నష్టపోతున్నా ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ఆవేధన వ్యక్తం చేశారు. ఎకరాకు రూ.10 వేల సాయం ప్రకటించిన ప్రభుత్వం ఇవ్వకుండా ఎందుకు జాప్యం
చేస్తోందని, రైతులు కష్టాల్లో ఉన్నారని, రూ.10 వేల సాయం సరిపోదన్నారు. తక్షణమే ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించాల్సిందేనని,అట్లాగే రైతు భరోసా పేరుతో రైతులకు, కౌలు రైతులకు రూ.15 వేలు చెల్లించాల్సిందేనన్నారు. రైతు కూలీలకు సైతం ఏటా రూ.12 వేల ఇవ్వాల్సిందే. కేంద్రం ఫసల్ బీమా యోజన పథకం అమలు చేయరు? పంటల బీమాను అమలు చేయరు.. రైతులెలా బతకాలన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా తక్షణమే వడ్ల కొనుగోలు చేయాల్సిందేనని బండి సంజయ్ స్పష్టం చేశారు. వడ్ల కల్లాల వద్ద బస చేసి.. రైతులు పడుతున్న బాధలను తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, వడ్ల కొనుగోలు కేంద్రాలను కూడా పరిశీలిస్తామని పేర్కొన్నారు. రైతు సంఘాలు, ప్రజా సంఘాలు తన దీక్షకు సంఘీభావం తెలపాలని కోరారు. మహిళలు, వృద్ధులు, విద్యార్థులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం కూడా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, 2-3 రోజుల్లో ప్రణాళికను వెల్లడిస్తామని బండి సంజయ్ ప్రకటించారు.

# మల్కాజిగిరిలో బీజేపీతోనే పోటీ

- కాంగ్రెస్ అభ్యర్థి డమ్మీ అంటూ కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మల్కాజ్‌గిరి పార్లమెంట్‌లో మనకు పోటీ కాంగ్రెస్‌తో కాదు బీజేపీతోనే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను మళ్లీ జరగనివ్వొద్దని కేటీఆర్ సూచించారు. మేడ్చల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మల్కాజ్‌గిరి పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. మేడ్చల్ అంటనే మాస్ మల్లన్న మరీ మాస్ అన్నారు. మల్లా రెడ్డి మేడ్చల్‌కే పరిమితం కాకుండా రాష్ట్రమంతా తిరగాలి. మిగతా నియోజకవర్గాల్లో కూడా ఆయన గొంతు అవసరం అని కేటీఆర్ పేర్కొన్నారు. మల్లారెడ్డి ఎమ్మెల్యేగా, మంత్రిగా సేవలందించి ఎన్నో రకాల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. ఆయన నియోజకవర్గంలో 10 మున్సిపాలిటీలు ఉంటే అన్నింటికి అన్ని గెలిచారు. అయితే గెలిచింది మల్లారెడ్డి అంటున్నారు కానీ గెలిపించింది మీరు. మీరు కష్టపడితేనే 10కి 10 గెలిచాం. ఎంతో కమిట్ మెంట్ ఉంటేనే ఇది సాధ్యమైంది. మేడ్చల్‌లో బీఆర్ఎస్ బలమేందో తెలిసిపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సామాజిక సేవలు చేస్తూ మల్కాజ్‌గిరి పార్లమెంట్‌లోని ప్రజలతో కలిసి మెలిసి ఉన్నారు. బ్రహ్మాండంగా ఆయనకు సేవాగుణం ఉంది. వారిని కేసీఆర్ పిలిచి ఆశీర్వదించి అభ్యర్థిగా ప్రకటించారు. మనకు కాంగ్రెస్‌తో పోటీ లేదు. కేవలం డమ్మీ అభ్యర్థిని మన ప్రాంతంతో సంబంధం లేని వ్యక్తిని నిలబెట్టారు. చేవెళ్లలో రిజెక్ట్ చేస్తే ఇక్కడ బలవంతంగా నిలబెట్టారు. ఇక్కడ మనకు పోటీ బీజేపీతోనే అని కేటీఆర్ స్పష్టం చేశారు.
రోడ్ల అభివృద్ధికి కోసం పదేళ్లు కంటోన్మెంట్ లో భూములు కావాలని అడిగితే పట్టించుకోలేదు తెలుగు అధికారి గిరిధర్ అనే వ్యక్తి ద్వారా ఆ ఫైల్ కదిలిందన్నారు. మందికి పుట్టిన బిడ్డలను నా బిడ్డలని చెప్పుకునే తత్వం రేవంత్ రెడ్డిదని మండిపడ్డారు. మొన్నటి దాకా బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అంటివి. ఇప్పుడు గత గవర్నమెంట్ బీజేపీతో లొల్లి పెట్టుకుందంటున్నావని విమర్శించారు. కాంగ్రెసోళ్లు పచ్చి మోసగాళ్లు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలిస్తామని చెప్పిన ఉద్యోగాలు ఇయ్యలేదన్నారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలు నీ ఖాతాలో వేసుకుంటే విద్యార్థులు చైతన్యవంతులు మీ అంతు చూస్తారన్నారు. రేవంత్ రెడ్డి గానీ, బీజేపీ గానీ మల్కాజ్ గిరికి చేసింది గుండుసున్నా. ఒక్క కొత్త మెడికల్ కాలేజ్, నవోదయ పాఠశాల, కొత్త కాలేజ్ కూడా తీసుకురాలేదన్నారు. మోడీ దేవుడని బండి సంజయ్ అంటాడు. అసలు మోడీ ఎవరికీ దేవుడని కేటీఆర్ ప్రశ్నించారు. రేట్లు పెంచినందుకా, మహిళలకు దేవుడా, ఏం అభివృద్ధి చేసిండని దేవుడని ప్రశఅనించారు. ఏం మొఖం పెట్టుకొని బీజేపీ ఓట్లు అడుగతదో ఈటల చెప్పాలన్నారు. మల్కాజ్ గిరిలో ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా బీజేపీకి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఇక్కడ కాంగ్రెస్ కు ఓటేస్తే బీజేపీకి ఓటేసినట్లేనన్నారు. రాహుల్ గాంధీ ఏమో చౌకిదార్ చోర్ హై అంటాడు. రేవంత్ రెడ్డి ఏమో మోడీ హమారా బడే భాయ్ అంటాడని విమర్శించారు. రాహుల్ గాంధీ ఏమో లిక్కర్ స్కాం ఏం లేదంటాడు. కేజ్రీవాల్ అరెస్ట్ అన్యాయమని అంటాడు. కానీ



రేవంత్ రెడ్డి మాత్రం కవితమ్మ అరెస్ట్ కరెక్టే అంటాడని విమర్శించారు. ప్రభుత్వాన్ని పడగొడితే మానవబాంబు అవుతా అంటాడు. ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన అవసరం మాకు లేదు నీ పక్కనే నల్గొండ, ఖమ్మం మానవబాంబులే నిన్ను కూలగొడుతాయని జోస్యం చెప్పారు. మనం చేసిన మంచి పనులను చెప్పుకోవాల్సినంత చెప్పుకోలేదని అందుకే ఓడిపోయామని కేటీఆర్ అన్నారు. ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన తప్పు జరగకుండా చూసుకోవాలన్నారు. రాష్ట్రంలో సెక్యులర్ పార్టీ ఉందంటే అది బీఆర్ఎస్ మాత్రమేన్నారు. మనమే అభ్యర్థి అన్నట్లుగా కష్టపడి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించుకుందామని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

# కరువుపై బండి ఢిల్లీలో ధర్నా చేయాలి

- మోడీని అడిగితే పరిహారం దక్కుతుంది
- కరువుపై కెసిఆర్ డ్రామాలు ఆపాలి
- మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్ :** రాష్ట్రంలో కరువు వచ్చిందని, వర్షాలు లేవని రైతులను ఆదుకోవాలని కేసీఆర్, బండి సంజయ్ లు ఇక్కడ దీక్ష చేసే బదులు మోదీ దగ్గర దీక్ష చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో మార్నింగ్ వాక్ నిర్వహించారు. అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా ఆయన ఫోటోకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రైతుల సమస్య మీద దీక్ష చేస్తున్న బండిపై ఆయన తీవ్రస్థాయిలో మండిప్డడారు. ఐదేళ్లు కరీంనగర్ ఎంపీగా ప్రజా సమస్యలు పట్టించుకోని బండి సంజయ్ ఇప్పుడు రైతుసమస్యల మీద దీక్ష చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రైతుల దగ్గర మొసలి కన్నీరు కారుస్తున్నాడని ఆరోపించారు. విభజన హామీలు అమలు చేయని, తెలంగాణ విభజనను వ్యతిరేకించిన మోడీ దగ్గర ధర్నా చేసి కేంద్రం దగ్గర నిధులు తీసుకురావాలని బండికి సవాల్ విసిరారు. ఓట్ల కోసం మొన్నటి దాకా రాముడి ఫోటో పెట్టుకున్నారని ఆరోపించారు. కల్లాల దగ్గర రైతులు కన్నీరు పెట్టుకున్నప్పుడు ఎక్కడ పోయావని బండిని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయినప్పుడు ఎక్కడికి వెళ్లావని కేసీఆర్‌ను నిలదీశారు. రైతుల పేరుతో దీక్ష చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ వల్లే కరువు వచ్చిందన్న వ్యక్తులు కనీసం జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని తీవ్రంగా మండిపడ్డారు. కాళేశ్వరం మునిగినప్పుడు, అధికారం పోయిన తరువాత ఈ నాలుగు నెలలు ఎక్కడకు పోయారని కేసీఆర్‌ను ప్రశ్నించారు. పొలం బాట పేరుతో కరువును రాజకీయాల కోసమే వాడుకుంటూ పొలాల దగ్గర రాజకీయం చేస్తున్నారన్నారు. ధర్నాల ,దీక్షల పేరుతో డ్రామాలు చేయడంలో ఆస్కార్ అవార్డు గ్రహీతవని కేసీఆర్‌ను ఎద్దేవా చేశారు. ఎన్నికలు వచ్చినప్పుడు గ్రామ ఆర్టిస్ట్ లా డ్రామాలు స్టార్ట్ చేస్తావని కేసీఆర్‌పై ధ్వజమెత్తారు.

# హంతకులు చట్టసభలకు వెళ్లొద్దు

- హత్యా రాజకీయాలకు చెక్ పెడదామని షర్మిల పిలుపు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ పార్టీ తరఫున కడప పార్లమెంట్‌కి పోటీ చేస్తున్నానని, ఈ నిర్ణయం అంత సులువైంది కాదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. తాను ఈ పోటీలో ఉంటే మా కుటుంబం నిట్ట నిలువునా చీలిపోతుందని తెలిసే నిర్ణయం తీసుకున్నానని స్పష్టం చేశారు. దివంగత నేత వైఎస్సార్ అభిమానులకు ఇది చాలా క్లిష్ట పరిస్థితి. తన నిర్ణయంతో ఎటు వెళ్లాలి అనేది వైఎస్సార్ అభిమానులు నిర్ణయించుకోవాలన్నారు.

గత ఎన్నికల ముందు, ఏపీ ముఖ్యమంత్రి అయ్యే వరకు జగన్ నాకు నువ్వు చెల్లి కాదు బిడ్డ అని అన్నారని షర్మిల గుర్తుచేసుకున్నారు. సీఎం అయ్యాక జగన్ పూర్తిగా మారిపోయారు, నా అనుకున్న వారిని నాశనం చేశారని సోదరుడు జగన్ పై కడప ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. సీఎం జగన్, వైసీపీ హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారంటూ మండిపడ్డారు. తన చిన్నాన్న వైఎస్ వివేకానందరెడ్డిని హత్య వెనకున్న వారికి ఏపీ సీఎం వైఎస్ జగన్ వైసీపీ టికెట్ ఇవ్వడం తట్టుకోలేక పోతున్నానన్నారు. హత్య చేయించిన వారికి టికెట్ ఇస్తే ప్రజలు



హర్షించరని తెలిసినా వైఎస్ అవినాష్ రెడ్డికే టికెట్ ఇచ్చారు. చిన్నాన్న వివేకా చివరి కోరిక నేను కడప ఎంపీగా పోటీ చేయాలన్నారు. బాబాయ్ కోరిక నెరవేర్చడానికే కడప ఎంపీగా బరిలో దిగుతున్నా. తనను ఆశీర్వదించాలని కడప ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వివేకా హత్య జరిగితే గుండెపోటు అని జగన్ సొంత మీడియాలో దుష్ప్రచారం చేశారని, గత ఐదేళ్లు అవినాష్ రెడ్డిని ఎందుకు వెనకేసుకొచ్చారని ఈ సందర్భంగా షర్మిల ప్రశ్నించారు.

# కెటిఆర్ నోటీసులకు భయపడేది లేదు

- మంత్రి కొండా సురేఖ వ్యాఖ్య

వరంగల్,ఏప్రిల్2(ఆర్ఎన్ఎ): కేటీఆర్ వ్యాఖ్యలకు భయపడే ప్రసక్తే లేదని మంత్రి కొండా సురేఖ అన్నారు. తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానన్నారు. లీగల్ నోటీసులు ఇచ్చినా ఎదుర్కొంటామని అందుకు సిద్దంగా ఉన్నామని చెప్పారు. తప్పు చేసిన వారు ఎవరైనా సరే విచారణలో తేలితే తప్పని సరిగా శిక్షకు అర్హులేనని చెప్పారు. కేటీఆర్ భయంతో ఏదేదో దిగజారి మాట్లాడుతున్నారని సురేఖ మండిపడ్డారు. కేటీఆర్ భాష మార్చుకుంటే మంచిదని.. సీఎం పైనా కేటీఆర్ వాడే భాష సబబేనా అని ప్రశ్నించారు. కవిత జైలులో జపమాలా కావాలని అడుగుతున్నారు. పదేళ్ల కాలంలో ఆమె మెడలో తాళి బొట్టు చూడలేదని.. జైలుకు వెళ్లిన తర్వాత తాళిబొట్టు గుర్తుకు వచ్చిందా అని సురేఖ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ వార్తలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. కాంగ్రెస్ నేతలు, మంత్రిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అవసరమైతే కోర్టుకు వెళ్తానంటూ హెచ్చరించారు. తనపై ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు చేసిన ఇద్దరు కాంగ్రెస్ నేతలు, మంత్రి కొండా సురేఖపై కోర్టుకు వెళ్తానని.. న్యాయపరంగా తనపై చేస్తున్న అబద్ధపు ఆరోపణలు ఎదుర్కొంటానని తెలిపారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588